News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :82 | ఖమ్మం | శుక్రవారం, మే 10, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# వికసిత్ కాదు.. విఫల భారత్

## సబ్ కా సత్యానాశ్.. దేశ్ కా సత్యానాశ్

## మోదీ భావోద్వేగాల బ్లాక్‌మెయిల్ ప్రమాదకరం

## 150 హామీల్లో ఒక్కటీ నెరవేర్చని ప్రధాన మంత్రి

## ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పు

## పేదలకు చేసిందేమీ లేదు: కేసీఆర్



సీకే న్యూస్ హైదరాబాద్ : "పుల్వామా, పాకిస్థాన్ పేరు చెప్పి బ్లాక్‌మెయిల్ చేస్తూ మోదీ పదేళ్లు పూర్తి చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగాల బ్లాక్‌మెయిల్ ఇలాగే కొనసాగితే దేశం సర్వనాశనమవుతుంది. దండం పెట్టి చెబుతున్నా.. విద్యావంతులు, విద్యార్థులు, మేధావులు, రచయితలు దీనిపై ఆలోచించాలి" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లో గురువారం రాత్రి నిర్వహించిన బస్సు యాత్ర, రోడ్ షో సందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్ల కిందట 150 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన మోదీ వాటిలో ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు.

వివరాలు 2లో..





# రాజ్యాంగాన్ని మార్చడం.. దేశం ఆత్మపై దాడే

## పేదల హక్కులను లాక్కోవడమే బీజేపీ పని

## పదేళ్లలో మోదీ 22 మంది కోసమే పనిచేశారు

## రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు

## మేం గెలిచాక పేదలను లక్షాధికారులను చేస్తాం

## అన్ని పంటలకూ కనీస మద్దతు ధర అందిస్తాం

## ప్రతి పట్టభద్రుడికీ అప్రెంటిస్‌షిప్.. లక్ష సాయం

## మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ

## ఆగస్టు 15 నాటికల్లా 30 లక్షల ఉద్యోగాల భర్తీ

## కులగణనతో దేశ రాజకీయాలే మారిపోతాయి

## 4న వచ్చేది 'ఇండియా' సర్కారే: రాహుల్‌గాంధీ

## రేవంత్ బృందం పనితీరు బాగుందని ప్రశంస

## నర్సాపూర్, సరూర్‌నగర్‌లో జన జాతర సభలు

సీకే న్యూస్ హైదరాబాద్ : "భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు.. పేద ప్రజల గుండె చప్పుడు.. ప్రతి పేదోడి ఆశ, శ్వాస. ఈ ఎన్నికల్లో గెలిస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ, ఆరెస్సెస్ ఇప్పటికే స్పష్టం చేశాయి. రాజ్యాంగాన్ని మార్చడమంటే దేశం ఆత్మపై దాడి చేయడమే" అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్, హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభల్లో ఆయన ప్రసంగించారు. "ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయన్నా, హక్కులు ఉన్నాయన్నా... రాజ్యాంగమే కారణం. దీని కోసమే అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పోరాడారు. సంవత్సరాల పాటు జైలుకెళ్లారు. వారి రక్తాన్ని ధారపోశారు. అలాంటి రాజ్యాంగాన్ని మార్చి వారి త్యాగాలను వృథా చేయాలన్నదే బీజేపీ ఆలోచన. ఇక్కడి నుంచి నేను వారికి స్పష్టం చేయదలచుకున్నా. ప్రపంచంలోని ఏ శక్తి కూడా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను మార్చలేదు. ప్రజల తరఫున మేమందరం ముందుండి రాజ్యాంగాన్ని రక్షిస్తాం" అని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉంచాలా? తొలగించాలా? అనే అంశంపైనే ఇప్పుడు యుద్ధం జరుగుతోందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక 50శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. కేంద్రంలో జూన్ 4న ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, పంద్రాగస్టులోగా కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు.

### ఎవరేమన్నా పేదల పక్షానే ఉంటాం

గత పదేళ్లలో 22 మంది బడా పారిశ్రామికవేత్తల కోసమే మోదీ పని చేశారని, వారికి సంబంధించిన రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఈ నిధులతో

వివరాలు 2లో..

# ఏపీలో సంక్షేమ పథకాల నగదు జమపై ఈసీ ఆంక్షలు




- పోలింగ్ తర్వాతే నగదు బదిలీ చేయాలని ఆదేశం
- ఇప్పటికే బటన్ నొక్కిన పథకాల నగదు జమను ఎన్నికలయ్యే వరకు వాయిదా
- మే 13న పోలింగ్ ముగిసిన తర్వాత డబ్బు జమ చేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తామన్న ఈసీ

వివరాలు 2లో..

# ఎన్నికలు ముగిశాక జగన్ లండన్ పారిపోతాడు



- కల్యాణదుర్గంలో ఈనాడు విలేకరిపై దాడిని ఖండిస్తున్నట్టు అచ్చెన్న ప్రకటన
- జర్నలిస్టు రమేశ్ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఈ ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం అని వెల్లడి
- అధికారంలోకి వచ్చేది కూటమేనని ధీమా

వివరాలు 2లో..

# చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమే



- టీడీపీ అధినేత గత చరిత్ర ఇదేనని విమర్శించిన వైసీపీ అధినేత
- 2014లో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేకపోయారని విమర్శలు
- ప్రధానమంత్రితో సభలు నిర్వహించి కనీసం ప్రత్యేక హెూదా ప్రకటన కూడా చేయలేకపోయారని మండిపాటు

సీకే న్యూస్ హైదరాబాద్ : చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమేనని ఏపీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం ఇదేనని, అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోకు ఇదే అర్థమని, మోసపోవద్దని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఏపీ అసెంబ్లీ

వివరాలు 2లో..

# మొదటిసారి మోదీతో కలిసి విమానం ఎక్కా..

## అమెరికాలో వైట్‌హౌస్ ముందు ఫొటో దిగాం

## ప్రధాని అయ్యాక దాని గురించి అడిగారు

## కరోనా కాలంలో నెలరోజులు

## ఆఫీసులోనే ఉండి ప్రజలకు సాయం చేశా

## చిరంజీవితో కిషన్‌రెడ్డి మాటామంతి

సీకే న్యూస్ హైదరాబాద్ : బీజేపీ కురువృద్ధ నేత ఎల్ కే అద్వాణీ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఏపీ నుంచి తనకు, గుజరాత్ నుంచి నరేంద్రమోదీకి అమెరికా వెళ్లే అవకాశం వచ్చిందని.. ఆ విధంగా తొలిసారిగా విమానంలో మోదీతో కలిసి ప్రయాణించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ప్రముఖ నటుడు



చిరంజీవి గురువారం ఢిల్లీలో పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్న అనంతరం కిషన్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు ముచ్చటించుకున్నారు. కిషన్‌రెడ్డి తన

వివరాలు 2లో..

# నా తెల్లగడ్డం చూసి ముసలోడ్ని అనుకోవద్దమ్మా!

- మంగళగిరిలో నారా లోకేశ్ 'రచ్చబండ'
- హాజరైన నారా భువనేశ్వరి
- వైసీపీ మాయ మాటలు నమ్మొద్దని ప్రజలకు లోకేశ్ విజ్ఞప్తి
- టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని విన్నపం
- మరో 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని వెల్లడి

వివరాలు 2లో..



# పదిస్తే ముస్లిం రిజర్వేషన్ల రద్దు



- తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ చేస్తాం
- రేవంత్ వినూ.. ఈసారి డబుల్ డిజిట్ ఖాయం
- ఈ ఎన్నికలు అభివృద్ధికి, జిహాద్‌కు మధ్య పోరు
- రాహుల్‌వి చైనా గ్యారెంటీలు, మోదీవి భారత్ గ్యారెంటీలు
- కాంగ్రెస్ రామమందిరాన్ని వ్యతిరేకించింది
- మజ్లిస్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే
- షరియత్, ఖురాన్ ఆధారంగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు
- భువనగిరి సభలో అమిత్ షా

సీకే న్యూస్ హైదరాబాద్ : "సీఎం రేవంత్‌రెడ్డీ వినూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోరు సాధిస్తాం. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా 400 స్థానాలను కైవసం చేసుకుంటాం" అని బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మోదీ మూడోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దవుతాయంటూ కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేస్తోందని, తద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పదేళ్లు పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపామని.. మరి రిజర్వేషన్లు

వివరాలు 2లో..

# పదిస్తే ముస్లిం రిజర్వేషన్ల రద్దు

- మొదటి పేజీ తరువాయి

రద్దయ్యాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేస్తూ, ఈ వర్గాల రిజర్వేషన్ల నుంచి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 10 లోక్‌సభ స్థానాలను బీజేపీకి ఇస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని, పైగా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా మాట్లాడారు. ఈ ఎన్నికలు మోదీ, రాహుల్‌గాంధీకి మధ్య జరుగుతున్న పోరు అని.. దేశాభివృద్ధికి, జిహాద్‌కు మధ్య జరుగుతున్న పోరు అని చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు చైనా గ్యారెంటీలు అని, మోదీవి భారతీయ గ్యారెంటీలు అని చెబుతూ మోదీ మేనిఫెస్టోలో ఏం చెప్పారో అవి తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 70ఏళ్లు అయోధ్యను పట్టించుకోలేదని, ఆ పార్టీ రామ మందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిస్థితి దయానీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీకి సన్నిహితుడైన భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ సంతకాన్ని ఫోర్జరీచేసి సస్పెండ్ అయ్యారని, అయినప్పటికీ ఆయన కాళ్లు పట్టుకుని అభ్యర్థిగా నిలబెట్టారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, వరి రూ.500బోనస్, రైతు భరోసా కింద రూ.15వేలు, బాలికలకు స్కూటీలు, తదితర హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఏ,బీ,సీ (ఎంఐఎం నేత అసదుద్దీన్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్) ఒక్కటేనని, షరియత్, ఖురాన్ ఆధారంగా తెలంగాణను నడిస్తున్నారని ఆరోపించారు. మజ్లిస్ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ హైదరాబాద్ విమోచన దినం జరకుండా అడ్డుకుంటాయన్నారు.

**1500కోట్లతో టెక్స్‌టైల్స్ అభివృద్ధి**

దేశవ్యాప్తంగా టైక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు కేటాయించిందని, భువనగిరిలో టెక్స్‌టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు మోదీ కృషి చేశారని అమిత్ షా తెలిపారు. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు, సూర్యపేట-సిద్దిపేట వరకు రూ.140 కోట్లతో జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను నిర్మించి పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని, జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ, కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వేస్టేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రసంగించే ముందు అమిత్ షా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి, కొమురవెల్లి మల్లన్న, జైన్ మందిర్‌లోని దేవుళ్లను తలుచుకున్నారు

# రాజ్యాంగాన్ని మార్చడం.. దేశం ఆత్మపై దాడే

- మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా 24ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని నిర్విఘ్నంగా కొనసాగించవచ్చని చెప్పారు. ఇక, తాము అధికారం చేపట్టగానే రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. వరితోపాటు అన్ని పంటలకు చట్ట పరిధిలో కనీస మద్దతు ధర ఇప్పించి తీరుతామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కార్మికులకు ఇస్తున్న కూలిని రూ.250 నుంచి రూ.400కు పెంచుతామని భరోసా ఇచ్చారు. ఆశా, అంగన్‌వాడీలకు రెట్టింపు వేతనం అందజేస్తామని ప్రకటించారు. మోదీ హయాంలో కోటీశ్వరులకు దోచిపెట్టిన సొమ్మును పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. "తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పేదల కుటుంబాల జాబితా సిద్ధం చేస్తాం. పేద కుటుంబంలోని ఒక మహిళను ఎంపిక చేసి, ఆమె బ్యాంకు ఖాతాలో నెలకు రూ.8500 చొప్పున ఏటా రూ.లక్ష వేస్తాం. ఈ పథకంతో దేశంలోని ప్రతి పేద కుటుంబం జీవనమే మారిపోతుంది. మోదీ ప్రభుత్వం కోటీశ్వరులను మరింత ధనవంతులుగా చేస్తే.. మేము పేదలను లక్షాధికారులను చేస్తాం" అని పేర్కొన్నారు. మేము ఇలాంటి హామీలు ఇస్తుండటంతో మీడియా సైతం తమకు వ్యతిరేకంగా మాట్లాడుతోందని రాహుల్ ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తే స్పందించని వాళ్లు.. తాము పేదలకు మంచి చేస్తామంటే మాత్రం ప్రశ్నలు వేస్తున్నారని మండిపడ్డారు. అంబానీ, అదానీలకు మద్దతు పలికే మీడియా ఏం రాసుకున్నా పర్వా లేదని, తాము మాత్రం పేదల పక్షాన నిలుస్తామని స్పష్టం చేశారు. పేదల బ్యాంకు ఖాతాల్లో కోట్ల రూపాయలు జమ చేయబోతున్నామని పేర్కొన్నారు.

**పట్టభద్రులకు అప్రెంటిసషిప్..**

మోదీ పాలనలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిందని రాహుల్‌గాంధీ విమర్శించారు. నోట్ల రద్దు, జీఎస్టీతోపాటు అగ్నివీర్ వంటి పథకాలతో దేశంలోని కోట్లాది మంది యువతను నిరుద్యోగులుగా మారారని ధ్వజమెత్తారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తాము అప్రెంటిసషిప్ హక్కు పేరిట కొత్త చట్టం తేబోతున్నామని తెలిపారు. పట్టుభద్రులైన ధనిక కుటుంబాల పిల్లలకు మాత్రమే ఇప్పుడు అప్రెంటిసషిప్ చేసే అవకాశం ఉందని, తాము దేశంలోని ప్రతీ పట్టభద్రుడికి అప్రెంటిసషిప్ హక్కు ఇవ్వబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పాఠశాలలు, ఆస్పత్రులు, కంపెనీల్లో యువతకు అప్రెంటిస్‌షిప్ అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. ఏడాది పాటు కచ్చితంగా వారికి ఉపాధి ఉంటుందని, ఈ కాలంలో నెలకు రూ.8500చొప్పున రూ.లక్ష అందిస్తామని వివరించారు. తెలంగాణలో ఇప్పటికే చేపట్టిన కులగణనను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని ప్రకటించారు. దీంతో దేశంలోని పేదలు, దళితులు, బీసీ లు, ఆదివాసీలు, మైనారిటీలకు వారి భాగస్వామ్యం గురించి తెలుస్తుందని, తద్వారా దేశ రాజకీయాలు మారిపోతాయని పేర్కొన్నారు. దేశ సంపదంతా ఇప్పుడు 2శాతం మంది చేతుల్లోనే ఉందని, కులగణన తర్వాత అది మారుతుందని తెలిపారు.

**రేవంత్ బృందం.. బాగా పని చేస్తోంది**

"తెలంగాణలో రేవంత్ రెడ్డి బృందం ఇక్కడ చాలా బాగా పనిచేస్తోంది. ఇప్పటికే 20వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల ఆరోగ్య బీమా, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు అందిస్తుంది" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, పంద్రాగస్టులోగా రైతులకు చెందిన రూ.2లక్షల రుణాలను మాఫీ చేయనున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి లోక్‌సభకు పంపాలని సూచించారు.

**సభలు విజయవంతం.. శ్రేణుల్లో జోష్**

హైదరాబాద్ సిటీ: సరూర్‌నగర్ జనజాతర సభ అనంతరం సిటీ బస్సులో రాహుల్, రేవంత్‌రెడ్డి ప్రయాణించారు. దిల్‌సుఖ్‌నగర్ వద్ద వారిద్దరూ ఆర్టీసీ బస్సు ఎక్కి మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కాంగ్రెస్ పాంచ్‌న్యాయ్ కరపత్రాలను రాహుల్ అందించారు. కాగా, నర్సాపూర్, సరూర్‌నగర్ సభలు విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సాయంత్రం వేళ నిర్వహించిన సభలకు పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చారు. రాహుల్ గాంధీ, రేవంత్ వేదికపైకి చేరుకోగానే.. పీఎం, సీఎం అంటూ ప్రజలు నినాదాలు చేశారు. సరూర్‌నగర్ సభలో రేవంత్ మాట్లాడుతుండగా రాహుల్‌గాంధీ ఫొటో తీయడం.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మొదటిసారి మోదీతో కలిసి విమానం ఎక్కా..

- మొదటి పేజీ తరువాయి

రాజకీయ జీవితం తొలినాళ్ల సంగతులను చెబుతూ అప్పట్లో జరిగిన ఆసక్తికర విషయాలను తెలియజేశారు. 'అమెరికా ప్రభుత్వ సంస్థ 'అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ పొలిటికల్ లీడర్స్' వివిధ దేశాలకు చెందిన యువ రాజకీయ ప్రతినిధులను తమ దేశానికి ఆహ్వానించి దేశ ప్రగతిని వివరిస్తుంది. అద్వాణీ సూచన మేరకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నన్ను ఎంపిక చేశారు. కర్ణాటక నుంచి అనంతకుమార్, గుజరాత్ నుంచి నరేంద్రమోదీకి అవకాశం లభించింది. అప్పట్లో నాకు పాస్‌పోర్టు కూడా లేదు. అమెరికా వెళ్లాక మోదీతో కలిసి వైట్‌హౌస్ ముందు నిలబడి ఫోటో దిగాము. ఆ భవనం గురించి మోదీ వివరించారు. అప్పటి ఫొటోను నేను భద్రపరచుకున్నా. మోదీ ప్రధాని అయ్యాక తొలిసారి వైట్‌హౌసకు రమ్మని ఆయనకు అమెరికా ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ప్రధాని నాకు ఫోన్ చేసి పాత ఫోటో గురించి అడిగితే పంపించా. అప్పుడు మనం బయట నిలబడి ఫొటో దిగాం.. ఇప్పుడు నేను వైట్‌హౌస్ లోపలికి వెళ్తున్నా.. అని ప్రధాని మోదీ అన్నప్పుడు చాలా గర్వంగా అనిపించింది' అని కిషన్‌రెడ్డి తెలిపారు. 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన సంగతులను గుర్తు చేసుకుంటూ.. మందకృష్ణ మాదిగ వివిధ జిల్లాల్లో తిరుగుతున్నప్పుడు గుండె జబ్బులున్న పిల్లలు చికిత్స అందక చాలామంది చనిపోయారని తెలిసిందని, దీంతో గుండె జబ్బులున్న పిల్లల తల్లిదండ్రులతో హైదరాబాదులో ఒక మీటింగ్ పెట్టామని తెలిపారు. అక్కడికి తీసుకొచ్చిన ఓ చిన్నారి చనిపోవటంతో.. ఆ చిన్నారి మృతదేహంతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపామని, రాత్రి 10 గంటలకు సీఎం వైఎస్సార్ ఫోన్ చేసి పిల్లలకు ఆపరేషన్లు చేయిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. 'మరుసటి రోజు వైఎస్సార్‌ను కలిసి చర్చించాం. ఆయన ప్రభుత్వ వైద్యులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్వే చేపట్టగా దాదాపు 2 లక్షల మంది చిన్నారులు గుండె జబ్బుతో బాధ పడుతున్నారని తెలిసింది. అప్పుడు వారందరికీ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయించారు. ఆ ఆలోచన నుంచే ఆరోగ్యశ్రీ పుట్టింది' అని కిషన్ రెడ్డి తెలిపారు.

**కరోనా కాలంలో కంట్రోల్ రూం**

కరోనా సమయంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా ఉన్నానని, ప్రజలను ఆదుకునేందుకు 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూం ఏర్పాటు చేసి సహాయం అందించానని కిషన్ రెడ్డి చెప్పారు. 'నెలరోజుల పాటు ఆఫీసులోనే పడుకున్నా. వీలైనంత ఎక్కువమందికి సహాయం అందించడం గురించి చర్చిస్తూ ఉండేవాడిని. ఢిల్లీనుంచి ఆక్సిజన్ సిలిండర్లు తెప్పించి ఆసుపత్రులకు పంపేవాళ్లం. గాంధీ ఆసుపత్రిలో కరోనా చికిత్స తీసుకుంటున్న వారిని ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడేవాడిని. ఇదంతా చూసి మా కుటుంబసభ్యులు నా క్షేమం గురించి ఆందోళన చెందేవారు. డాక్టర్లు, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తుంటే నేను ఇంట్లో ఎలా కూర్చోగలను? నేనుసైతం బయటకొచ్చి, బాధితులకు సాయం అందించేందుకు శాయశక్తులా కృషి చేశా' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో తనకంటూ ప్రత్యేకంగా గ్రూపులు లేవన్నారు. ఇప్పటివరకు తన కుటుంబ సభ్యులెవరినీ రాజకీయంగా ప్రోత్సహించలేదని, భవిష్యత్తులో వస్తారేమో తెలియదని చెప్పారు.

**కిషన్‌రెడ్డి దుర్భాషలాడగా చూడలేదు: చిరంజీవి**

తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక శాసనసభలో కిషన్‌రెడ్డి నుంచి

ఎంతో నేర్చుకున్నానని చిరంజీవి తెలిపారు. 'అసెంబ్లీలో నేతల ప్రవర్తన కొత్తగా అనిపించేది. అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు అరుచుకుంటూ, దుర్భాషలాడుతూ ఉండేవారు. కానీ, సమావేశాలయ్యాక అసెంబ్లీ లాబీల్లో మాత్రం కలిసిమెలిసి, ఒకరి భుజంపై ఒకరు చేయి వేస్కొని సరదాగా మాట్లాడుతుండటం చూసి ఆశ్చర్యపోయేవాడ్ని' అని చిరంజీవి తన అనుభవాలు పంచుకున్నారు. అసెంబ్లీలో తనకు ఒకవైపు కిషన్‌రెడ్డి, మరోవైపు జయప్రకాష్ నారాయణ్ ఉండేవారన్నారు. సభలో కిషన్‌రెడ్డి ఎన్నడూ దుర్భాషలాడగా చూడలేదని, ప్రజా సమస్యలపైనే ఆయన మాట్లాడేవారని తెలిపారు. ఒకరకంగా సభా మర్యాదలను మీ నుంచే నేర్చుకున్నా అని కిషన్‌రెడ్డికి చిరంజీవి చెప్పారు. కరోనా సమయంలో సినీ పరిశ్రమ కార్మికులకు తన వంతు సాయం చేశానన్నారు.

# చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమే

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు-2024 ప్రచారంలో భాగంగా రాజంపేట బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. విమర్శించిన నోటితోనే పొగిడిపోయారు.. ప్రధానిపై జగన్ విమర్శలు ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో చంద్రబాబు ఉమ్మడి సభలు పెట్టిస్తున్నారని, ఏమైనా ప్రకటన చేస్తారేమోనని ప్రజలు ఎదురుచూశారని, కానీ ప్రత్యేక హోదా ప్రకటన కూడా చేయలేదని వైఎస్ జగన్ విమర్శించారు. పెత్తందారుల సభలతో ప్రజలకు నిరాశే మిగిలిందని, రాష్ట్ర ప్రజలకు కావాల్సిన ఒక్క మాట కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. "చంద్రబాబుకు ఏం కావాలి, దత్తపుత్రుడికి ఏం కావాలి, వదినమ్మకు ఏం కావాలి, దుష్టచతుష్టయానికి ఏం కావాలి. అన్నీ వీళ్లకు సంబంధించిన మాటలు మాత్రమే మాట్లాడారు. మన మీద నాలుగు రాళ్లు వేశారు. మొన్నటి దాకా చంద్రబాబు అంత అవినీతిపరుడు దేశంలో ఎవరూ ఉండరన్న మోదీ... ఇప్పుడు వాళ్ల కూటమిలో చేరారు, అదే నోటితో పొగిడారు" అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.డబుల్ ఇంజన్ సర్కార్ అని ఎందుకు పిలుస్తున్నారు?

"ఎన్డీయే ఏపీ అజెండాతో రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఎలాంటి లాభం జరిగింది? ఇదే నాయకులు 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చామని ఎందుకు చెప్పుకోలేకపోతున్నారు. కూటమి, డబుల్ ఇంజిన్ సర్కారు అంటూ మాటలు చెబుతున్నారు. మరి 2014లో ప్రకటించిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని ఎందుకు పిలుస్తున్నారు" అని సీఎం జగన్ ప్రశ్నించారు. మరోవైపు ఐదేళ్లక్రితం ఇచ్చిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన తాను ఉన్నానని, ఇంటింటికీ పథకాలు ఇచ్చి తాను ఆశీర్వాదం కోరుతున్నానని అన్నారు.

సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగించాలా? లేదా? అనేది నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అన్ని సీఎం జగన్ అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, ప్రతి ఇల్లూ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికీ ముగింపు అని జగన్ అన్నారు. ఏపీ ప్రజలందరూ మళ్లీ మోసపోతారని అన్నారు.

## ఏపీలో సంక్షేమ పథకాల నగదు జమపై ఈసీ ఆంక్షలు

ఏపీలో సంక్షేమ పథకాల నగదు బదిలీపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. పోలింగ్ తర్వాతే నగదు జమ చేయాలని ఆదేశించింది. ఇప్పటికే బటన్ నొక్కిన పథకాల డబ్బు జమను ఎన్నికలయ్యే వరకు వాయిదా వేసింది. మే 13వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాత డబ్బు జమ చేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని ఈసీ పేర్కొంది. కాగా, ఎలక్షన్ కోడ్ కంటే ముందే వివిధ పథకాల కోసం జగన్ బటన్ నొక్కారు. అయితే, ఎన్నికలు ముగిసిన

## ఎన్నికలు ముగిశాక జగన్ లండన్ పారిపోతాడు

అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ఈనాడు విలేకరి రమేశ్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈనాడు జర్నలిస్టు రమేశ్ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులపై దాడి చేసిన వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం రాగానే జర్నలిస్టుల భద్రతకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు, మీడియాపై దాడులు నిత్యకృత్యంగా మారిపోయాయని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అధికారం పోతోందన్న అక్కసుతోనే వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఎన్నికలు ముగిశాక జగన్ లండన్ పారిపోతాడని అచ్చెన్న వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, అధికారంలోకి వచ్చేది ఎన్డీయే కూటమేనని ధీమా వ్యక్తం చేశారు.

## వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు

బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ లో పర్యటించేందుకు అనుమతి ఇవ్వాలని, ఆ మేరకు విదేశాలకు వెళ్లేందుకు బెయిల్ షరతు సడలించాలని ఏపీ సీఎం జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నిన్న విచారణ జరిపిన సీబీఐ న్యాయస్థానం... కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, సీబీఐ నేడు కోర్టులో తమ వాదనలు వినిపించింది. జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. అక్రమాస్తుల కేసులో విచారణ కొనసాగుతున్న దశలో విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే ఓసారి ఆయన విదేశాలకు వెళ్లొచ్చారని గుర్తుచేసింది. వాదనలు విన్న అనంతరం సీబీఐ న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. తదుపరి విచారణ మే 14న ఉంటుందని పేర్కొంది. కాగా, సీఎం జగన్ కోర్టు అనుమ తి వస్తే ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశీ పర్యటన చేయాలని భావిస్తున్నారు. ఏపీలో మే 13న పోలింగ్ జరగనుండగా, ఫలితాలు జూన్ 4న వెల్లడి కానున్నాయి. ఈ వ్యవధిలో ఆయన కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

## ఐదునెలల్లోనే కాంగ్రెస్ పై ప్రజావ్యతిరేకత

ఎన్నికలకు ముందు అలవికాని హామిలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక ఐదు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేకతను కూడగట్టుకుందని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు తెలంగాణకు నిధులివ్వకుండా మొండి చేయి చూపించిందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోదీ సర్కారు కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ చేస్తున్న మత రాజకీయాలు తెలంగాణలో ప్రజలు చెల్లనివ్వరని హరీశ్ రావు హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఆరుగ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చి ఐదు నెలలైనా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. తీరా పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ అడ్డొస్తుందని, దేవుళ్ల మీద ఒట్లు పెడుతూ రేవంత్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 లోగా ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్న సవాల్ ను రేవంత్ రెడ్డి స్వీకరించకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారని దుయ్యబట్టారు. మెదక్ లో బీఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## నా తెల్లగడ్డం చూసి ముసలోడ్ని అనుకోవద్దమ్మా!

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో నేడు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ ప్రసంగిస్తూ, వైసీపీ మాయ మాటలు నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన భవిష్యత్తు కాదు... మన పిల్లల భవిష్యత్తు ఓటుపై ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఏదో డబ్బులు ఇస్తున్నారని ఒక్కసారి ఏమరుపాటుగా ఉంటే నష్టపోయేది ప్రజలేనని అన్నారు. ఈ ప్రభుత్వ పాలన కారణంగా ఇప్పటివరకు దాదాపు 4 సంవత్సరాల 11 నెలలు ఇబ్బంది పడ్డామని తెలిపారు. "ఇంకెన్నాళ్లని ఇబ్బంది పడతాం? అప్పుడు ఒక్క అవకాశం అన్నాడు. అందరికీ ముద్దులు పెట్టాడు. ఇప్పుడు అందరినీ గుద్దుతున్నాడు. దయచేసి ఆ మాయ మాటలు విశ్వసించవద్దు. వారిచ్చే డబ్బులను కూడా నమ్మొద్దు... తీసుకోండి... ఓటు మాత్రం టీడీపీకే వేయండి. నేనొక యువకుడ్ని, ఉత్సాహవంతుడ్ని... మంగళగిరి నియోజకవర్గంలో పనిచేయడానికి వచ్చాను. నా తెల్లగడ్డం చూసి ముసలోడ్ని అనుకోవద్దమ్మా! కరకట్ట కమలహాసన్ లా రంగేయడం తెలీదు తల్లీ నాకు! పనిచేయడానికి వచ్చాను, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చాను.

ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటాను. భారతదేశ రాజకీయాల్లో ఇంకో 40 ఏళ్ల పాటు నేను ఉంటాను. నేను ప్రజలకు సేవ చేయడానికే వచ్చాను తప్ప, ప్రజలతో మాట పడేందుకు రాలేదు. మళ్లీ ఐదేళ్ల తర్వాత ఇలాగే రచ్చబండ పెడతా... శభాష్, బాగా చేశావు అని మీతోనే అనిపించుకుంటా" అంటూ నారా లోకేశ్ పూర్తి ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు.

## వికసిత్ కాదు.. విఫల భారత్

- మొదటి పేజీ తరువాయి

"విదేశాల్లోని నల్ల డబ్బులు తీసుకొచ్చి ఒక్కో ఇంటికి 15 లక్షలు ఇస్తామన్నారు. బండి సంజయ్ తెచ్చి ఇచ్చారా!? మీ ఖాతాల్లో జమయ్యాయా!? 15 లక్షలు కాదు కదా.. 15 వేలు కూడా ఇవ్వలేదు. మోదీ హామీలన్నీ గ్యాస్.. ట్రాష్. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ జరగలేదు. సబ్ కా సత్యనాశ్.. దేశ్ కా సత్యనాశ్ చేశారు. వికసిత్ భారత్ కాలేదు. కానీ విఫల భారత్ అయింది" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీకి ముందు 14 మంది ప్రధాన మంత్రులు చేశారని, వారంతా 55 లక్షల కోట్ల అప్పు చేస్తే మోదీ ఒక్కడే 105 లక్షల కోట్ల అప్పు చేశారని, రూపాయి విలువ పడిపోయిందని, ఎగుమతులు తగ్గాయని విమర్శించారు. ఓట్ల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే తప్ప పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని కోరితే మోదీ సర్కార్ స్పందించలేదని ఆరోపించారు. బండి సంజయ్ లొడలొడా వాగుతాడని, పార్లమెంట్‌లో ఆయన మాట్లాడితే ఎవరికీ అర్థం కాదని, ఆయన మాట్లాడేది ఇంగ్లీషో.. హిందీయో, తెలుగో తెలియదని ఎద్దేవా చేశారు.

## ఇంటింటా ప్రచారం లో దూసుకుపోతున్న కరీంనగర్ గ్రామ BRS పార్టీ






**చేగుంట మే 09 ( సి.కే న్యూస్ )**చేగుంట మండల్ కరీంనగర్ గ్రామంలో గురువారం నాడు మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రాం రెడ్డి గారి కి మద్దతుగా చేగుంట మండల%శీ% కరీంనగర్ గ్రామపంచాయతీలోని బీమ్ నగర్ తండాలో %దీ=ూ% పార్టీ గ్రామ ఇంచార్జ్ %ళూాజూ% వైస్ చైర్మన్ పట్నం తానేష గారి ఆదేశానుసారంలి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు కేసీఆర్ గారి ప్రభుత్వం అందించిన గొప్ప పథకాల గురించి తెలియజేస్తూ వెంకట్ రాం రెడ్డి గారి మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన చేగుంట మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఊరడి యాదగిరి మరియు యూత్ అధ్యక్షుడు ఎల్లం ఉపాధ్యక్షుడు శేఖర్ వందమంది ఇన్చార్జిల అధ్యక్షులు దేవరాజు , సిద్ధి రాములు బాలరాజు యాదగిరి, ముత్యాలు శ్రీనివాస్ భాను , ఎల్లం, బాబు, సొంల స్వామి %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమాన్ని ముందుండి ఇంటింటి ప్రచారాన్ని నడిపించడం జరిగింది

## బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఆటో కార్మికుల చెంతకు కాంగ్రెస్ నేతలు.

- కార్మిక న్యాయం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో న్యాయ్ సూత్రాలను వివరించిన.
- నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు , మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,** పార్లమెంట్ ఏన్నికలలో భాగంగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా, బలరాం నాయక్ ని ఏంపింగా గెలిపించేందుకు ఆటో కార్మికులు, వ్యాపారస్తులు వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ న్యాయ సుత్రాలు కరపత్రాలు పంపిణిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మోజార్టీ తో గెలుపించవల్సిందిగా కోరితు తెల్లం వెంకట్రావు, మాజీ గ్రంధాలయ చేర్మెన్ బోగాల శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారాని నిర్వహించారు.

ఈ ఎన్నికల ప్రచారంలో బొలిశెట్టి రంగారావు, తాండ్ర నరసింహారావు, ఎసిసెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,అన్నెం రామిరెడ్డి, షాబీర్ భాష, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, ఇందుల రమేష్, కురిసేటి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,బొంత రమణ,తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూప దేవి, పద్మ ప్రియా,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బలరాం నాయక్ కి ఓటు వేస్తే రాహుల్ గాంధీ కి వేసినట్టే..

- పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..
- ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనూ వివరిస్తున్న కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాయి కౌశిక్,మే 09,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు లిసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్వర్యంలో కన్నాయిగూడెం, బట్టుపల్లి గ్రామపంచాయతీలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిత్రపక్షాల తో కలిసి అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి గ్యారంటీల ను సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ఎమ్మెల్యే కందాళకు బిగ్ షాక్..


- కాంగ్రెస్ గూటికి కందాళ రైట్ హ్యాండ్
- బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన రాజుపేట ఎంపీటీసీ
- కండువా కప్పి స్వాగతం పలికిన పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి :** పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో బిగ్ షాక్ తగిలింది. ఆయన రైట్ హ్యాండ్ గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా , ఈ రోజు ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు

## డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంటుకు పంపుతాం...!





- మాదిగలంతా ఆర్ఎస్పి వైపే
- గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్ఎస్పి రుణం తీర్చుకోవాలి
- పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా జటప్రోలు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ ఆధ్వర్యంలో గురువారం గ్రామ ఎస్సీ మాదిగ కాలనీ లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే కాజా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీకి మాదిగలంతా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ఆయన మాదిగ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా గుర్తు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎస్సి స్థానాలలో ఒక్క స్థానం కూడా మాదిగలకు కేటాయించకపోవడం ,రేవంత్ రెడ్డి నీచ రాజకీయం అంటూ, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడడం జరిగింది. రానున్న ఎన్నికల్లో మీరంతా కూడా సీరియల్ నెంబర్ 1 పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చేలా చేసి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన తెలియజేశారు అలాగే గ్రామ ఎస్సీ కాలనీలో ని ప్రజలు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని మరోసారి నమ్మబోమని వారు ఈ సందర్భంగా తెలియజేశారు మాదిగలమంతా కలిసికట్టుగా ఉండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు కాలనీ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## 3.50 లక్షలతో గ్రామంలో త్రాగునీటి కోసం చర్యలు చేపట్టాం

- మంత్రి జూపల్లి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి.
- గ్రామ ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ పార్టీ నాయకుల చర్చ సమావేశం.
- కల్వరాల గ్రామం యువ నాయకుడు మంత్రి జూపల్లి ప్రధాన అనుచరుడు నరసింహ



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వీపన గండ్ల మండలం కల్వరాల గ్రామంలో గ్రామ ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాల పై, మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపై గ్రామ ప్రజలతో చర్చించిన కల్వ రాల గ్రామ యువ నాయకుడు నరసింహ అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం జరిగింది. గ్రామంలో ప్రజల త్రాగునీటి అవసరాల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో 3.50 లక్షల రూపాయల నిధులతో చేస్తున్న కృషి గురించి వారితో చర్చించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ మల్లు రవి కి ఓటు వేసి అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే మంచి మెజారిటీ ఇవ్వాలని,గ్రామానికి అధికంగా నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేలా గ్రామ ప్రజలందరి సహకారం కావాలని వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవిత కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి..

- అన్ని పదవులు అధికార పక్షానికి ఇస్తే ప్రశ్నించే గొంతులు ఉండవు..
- తెలంగాణ నినాదం చిరస్థాయిగా ఉండాలంటే పార్లమెంట్లో బి ఆర్ ఎస్ ఎంపీలు ఉండాలి..
- భద్రాచలం పట్టణంలో పలు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంట్ స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న మాలోత్ కవిత కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భద్రాచలం పట్టణంలోని పలు వార్డులలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు..

ఈ సందర్భంగా మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వాదం చిరస్థాయిగా ఉండాలంటే పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీలు ఉండాలని అన్నారు. మానుకోట పార్లమెంటు పరిధిలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది మాలోత్ కవిత అని అన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని పదవులన్నీ అధికార పక్షానికి ఇస్తే ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు ఉండవని చట్టసభల్లో ప్రతిపక్ష పాత్ర పోషించే వ్యక్తులు ఉంటే ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహారావు .రాఘవులు ఇమామ్ కాసిం. శ్రావణి నరసింహులు. ప్రదీప్ .రామకృష్ణ తదితరులు ఉన్నారు

# నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి.

- ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**పాల్వంచ డిగ్రీ, పీజీ కళాశాల బయట మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను వారికి తెలియజేసి వారిని రిజిస్టర్ చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపు కున్నారని, కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీల కే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగి త రేటు తారస్థాయికి చేరుతుందని పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత మరియు చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోడీ దేశానికి చేసిందేమీ లేదని కేవలం ప్రజల మధ్య మతాల చిచ్చు పెట్టి యువతను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసి గొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం లో లాగా ఐఐటీలు ఐఐఎం లు ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి




యువత మరియు నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీల ను అమలు చేస్తుందని ఆయన అన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు షాను, ప్రదీప్, సాయి, సందీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ కామ్రేడ్ల స్నేహం కలకాలం కొనసాగాలి...

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఫాసిస్టు బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్ కి మద్దతు...
- బి వెంకట్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు.
- మానుకోటలో మతోన్మాదులను అడుగుపెట్టనివ్వం..
- పోతినేని సుదర్శన్ రావు.
- బలరాం నాయక్ తో కలిసి ఐదు పంచాయతీల సాధనకు కృషి చేస్తా..
- తెల్లం వెంకట్రావు.
- మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమికి భారీ విజయం ఖాయం
- అన్నవరపు కనకయ్య.
- మంత్రి సమక్షంలో నియోజకవర్గ సమస్యలను ఎక్కుపెట్టిన "మచ్చ"



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 09,**రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు పరిధిలో రెండు లక్షల మెజార్టీతో ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం ఖాయమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు లు స్పష్టం చేశారు. గురువారం భద్రాచలం పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో పోరిక బలరాం నాయక్ విజయం కాంక్షిస్తూ భద్రాచలం పినపాక నియోజకవర్గాల సిపిఎం ఎన్నికల సభ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చే రీతిలో సాగింది. సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్న వరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల సభలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టుల స్నేహం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. తుమ్మల రాజకీయ జీవిత ప్రారంభ దశలో సిపిఎం నేత బోడిపూడి వెంకటేశ్వర్లు చేసిన సహకారం నేటికి నేను మర్చిపోలేనని సిపిఎం సహకారంతోనే నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడ్డానని అన్నారు. కమ్యూనిస్టులతో వ్యక్తిగత జీవితంలో తనకి ఎప్పుడు విభేదాలు తలెత్తలేదని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులతో కలిసి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. ప్రధానంగా కుంజా బుజ్జి సున్నం రాజయ్య గార్లతో కలిసి భద్రాచలం నియోజకవర్గం లో గ్రామ గ్రామానికి వెళ్లానని కుంజా బుజ్జి పట్టుదలతోనే ఆనాడు శబరి నదిపై వంతెన నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. తుమ్మల హయంలో భద్రాచలం నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి మొత్తం పుంజాబుజ్జి సున్నం రాజయ్య గారి పోరాట ఫలితమేనని మరోసారి అన్నారు. సిపిఎం సిద్ధాంతాల కు కట్టుబడి భారతదేశంలో లౌకికత్వాన్ని కాపాడేందుకు బిజెపిని ఓడించడం కోసమే కాంగ్రెస్తో జతకట్టిందని అంతటి విలువలు గల పార్టీ కాబట్టే ఆ పార్టీకి సీట్లు ఉన్నా లేకున్నా విలువలతో కూడిన మర్యాదలు శాశ్వతంగా ఉంటాయని అన్నారు. మోదీ పర్యటన మొత్తం కూడా కాంగ్రెస్పై పచ్చి అబద్దాల తోనే ఆరోపణలు చేస్తున్నారని దళితులకు గిరిజనులకు మోడీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. రాష్ట్రపతిగా చేసిన రామ్నాథ్ కోవింద్ దళితులు కాబట్టే పార్లమెంటు శంకుస్థాపనకు పిలవలేదని ద్రౌపతి మురుము గిరిజనురాలు కాబట్టే రామ మందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని గుర్తు చేశారు. ఎన్నికలలో కమ్యూనిస్టులతో కలిసి బిజెపిని రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్ తో జతకట్టాం....**

బి వెంకట్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

...................

ఫాసిస్టు బిజెపిని ఓడించేందుకే తెలంగాణ రాష్ట్రంలో 16 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్కి సిపిఎం సంపూర్ణ మద్దతు నిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బోడ వెంకట స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన మూడు దశల ఎన్నికలలో బిజెపికి ఓటమి ఖాయమని తేలిపోయిందని అన్నారు. పొరపాటున కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపడితే అధ్యక్ష సలహాలు నియంత పాలన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి పేరుతో మత రాజకీయాలకు కాలం చెల్లిందని ప్రజా సమస్యల ముందు మతం ఓడిపోక తప్పదని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిస్తే బిజెపికి మిగిలేది గుండు సున్నానేనని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి కచ్చితంగా 0 సీట్లే ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**మానుకోటలో మతోన్మాదులను అడుగుపెట్టనివ్వం....**

పోతినేని

...................

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ ఫార్మేట్ పరిధిలోకి మతోన్మాదుల్ని అడుగుపెట్టనీయకుండా సిపిఎం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చెయ్యాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బలరామ నాయక్ విజయిని కాంక్షిస్తూ నిర్వహించిన సభలో పోతినేని మాట్లాడుతూ

పొత్తు ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించటం సిపిఎం కార్యకర్తలకు ఉన్న మొదటి లక్షణమని గతంలో అది అనేకసార్లు రుజువైందని పోతినేని సుదర్శన్ రావు అన్నారు. దేశంలో లౌకికవాదానికి చోటు లేకుండా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి ఈ దేశాన్ని బిజెపి చేతుల నుంచి రక్షించేందుకే ఇండియా బ్లాక్ గా ఏర్పడ్డారని అందులో భాగంగానే బలరాం నాయక్ గెలుపుకి సీపీఎం సంపూర్ణంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

**బలరాం నాయక్ తో కలిసి 5 పంచాయతీలను తిరిగి తెచ్చేందుకు కృషి చేస్తా.....**

తెల్లం వెంకట్రావు

..................

మొదటినుండి తమది కమ్యూనిస్టుల కుటుంబమని 2014లో సున్నం రాజయ్యని గెలిపించేందుకు తన సీటు సైతం త్యాగం చేసి సిపిఎం కార్యకర్తలాగా పనిచేసే సున్నం రాజయ్యను గెలిపించానని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం సహకారంతో బలరాం నాయక్ గెలిచిన వెంటనే ఆయనతో కలిసి ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిస్టులతో కలిసి పని చేస్తే రెట్టింపు ఉత్సాహం కలుగుతుందని ఈ ఎన్నికలలో సిపిఎం సహకారంతో కాంగ్రెస్ భారీ మెజార్టీ ఖాయమని తెల్లం వెంకటరావు ధీమా వ్యక్తం చేశారు.

**కూటమికి భారీ విజయం ఖాయం.....**

అన్నవరపు కనకయ్య

..................

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమికి భారీ మెజార్టీ రావడం ఖాయమని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సన్నవరపు కనకయ్య ధీమా వ్యక్తం చేశారు. బలరామ నాయక్ విజయానికి కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన సిపిఎం సభ లో అన్నవరం కనకయ్య అధ్యక్ష ప్రసంగం చేశారు. మహబూబాద్ ఖమ్మం రెండు పార్లమెంటు స్థానాలలో ఇండియా కూటమి గెలుపు తథ్యమని భారీ మెజార్టీ సాధించేందుకు కాంగ్రెస్ కమ్యూనిస్టు కార్యకర్తలు మరొక మూడు రోజులు కష్టపడి పని చేయాలని కోరారు. బిజెపి మత రాజకీయాలకు కాలం చెల్లిందని కేంద్రంలో రానున్నది లౌకిక ప్రభుత్వమేనని

**అన్నవరపు కనకయ్య ధీమా వ్యక్తం చేశారు.**

**మంత్రి సమక్షంలో**

నియోజకవర్గ సమస్యలను ఎక్కుపెట్టిన "మచ్చ"

...........................

బలరామ నాయక్ ఎన్నికల సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర సమక్షంలో భద్రాచలం పినపాక నియోజకవర్గం తరఫున కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కృషి చేయాలని కోరారు. పగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని భద్రాచలం పట్టణంలో కరకట్ట పునర్నిర్మానం చేపట్టాలని మంత్రిని దృష్టికి తీసుకొచ్చారు. భద్రాచలం పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్ల ప్రతిరోజు అందించేలాగా కృషి చేయాలని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యలను సభ దృష్టికి మచ్చ తీసుకొచ్చారు.

భద్రాచలం పినపాక సిపిఎం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న ఈ సభలో పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు డిసిసి అధ్యక్షులు పొద్యం వీరయ్య కార్యకర్తను ఉద్దేశించి రానున్న ఎన్నికలలో కలిసి పనిచేసే బలరాం నాయకుని గెలిపించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల సహకారంతో కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని పాయం పొద్దెం ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి కొలగాని బ్రహ్మచారి సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జీఎస్ శంకర్రావు మందు మీటింగ్ సిపిఎం నాయకులు నిమ్మల వెంకన్న భక్తుల వెంకటేశ్వర్లు రాములు గుడిశాల రాములు ఎలమంచిలి వంశీకృష్ణ మరణం చంద్రయ్య కొరసా చిలకమ్మ బత్తుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర రవిశంకర్ నల్లపు దుర్గాప్రసాద్ బుడగం శ్రీనివాస్ చింతిర్యాల రవికుమార్ లతోపాటు రెండు నియోజకవర్గాల సిపిఎం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు.

- రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి.
- మాతతత్వ, కార్పొరేట్ పార్టీకి తెలంగాణలో అడుగుపెట్టనీయం.
- బిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లే.
- మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇండియా కూటమిని గెలిపిద్దాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
- రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**పాల్వంచ: సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ గురువారం పట్టణంలోని పలు వార్డులలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వంనికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దాంగా ఉన్నారు అని, పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మతతత్వ కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోవని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. రఘు రాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూతులో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకస పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, మడుపు ఉపేంద్ర చారి, వై వెంకట్రామయ్య, జకరయ్య, వైయస్ గిరి, పాషా, సాయి, గాలి పద్మ లక్ష్మి, అన్నారపు అశోక్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమక్షంలో వివిధ



## పార్టీల నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ చేరికలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 09,**భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు . మంత్రి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు...

నియోజకవర్గం లో 500 మంది నాయకులు, కార్యకర్తలు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , డిసిసి అధ్యక్షులు పోదాం వీరయ్య చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీలో చేరారు...

పార్టీలో చేరిన వారిలో కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రజీనికాంత్, అరికెల తిరుపతిరావు, తాళ్ల రవికుమార్, కూరపాటి ప్రసాద్ రాజు, కొప్పుల శ్రీను, కాపుల శ్రీను, బందారు కృష్ణ, క్రాంతి, ఫయాజ్ మరియు మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతీ, పిట్టల లక్ష్మీకాంతం,కేతినేని లలిత, మాజీ ఎం పి టీ సి జ్యోతి,మాజీ ఎం పి టీ సి సుజాత , కాసింబి, మైధిలిబి, విజయలక్ష్మి, శారద, రసూల్ బి, మరియు అనేకమంది మహిళా నాయకులు జాయిన్ అయ్యారు...

ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ నాయకులు ఎస్.కె రసూల్, తోటకూరల రవి శంకర్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిర్యాల రవికుమార్, యశోద రాంబాబు, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,అడబాల వెంకటేశ్వర్లు మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, సరెళ్ళ నరేష్, చుక్క సుధాకర్, చింతాడి చిట్టిబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అలీం, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదిప్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, రాజేష్ , రామకృష్ణ, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు...

## నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలంగారు నర్సరీని పరిశీలించారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మోట కొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం గారు నర్సరీని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలచే రోజు నర్సరీ పనులు చేయించాలని అన్నారు నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటి కొరత లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కొక్కల శ్రీనివాస్, కారోబార్ (జహంగీర్) బిక్షపతి వాటర్ మెన్ బిక్షపతి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా భాద్యతగా వ్యవహారించాలి.





- ఎస్పీ రోహిత్ రాజు.
- పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తమ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి.
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ విధుల పట్ల అధికారులకు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు.రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,డిఎస్పీలు రెహమాన్,చంద్ర భాను,సతీష్ కుమార్,రవీందర్ రెడ్డి మరియు సీఐలు,ఎస్సైలతో పాటు రూట్ మొబైల్స్ ఇంచార్జ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య ను దర్శించుకున్న పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**
పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.
గురువారం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భద్రాచలం పర్యటనకు వచ్చిన జనరల్ అబ్జర్వర్ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి/ పినపాక ఏఆర్ఓ ప్రతీక్ జైన్ ఆయనను మొరంపల్లి బంజర దగ్గర కలిసి అక్కడి నుండి తోడుకొని స్వామివారి దర్శనానికి వచ్చిన జనరల్ అబ్జర్వర్ను భద్రాచలం దేవస్థానం పర్యవేక్షకుడు అర్చక స్వాములు స్వాగతం పలికి ముందుగా బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు జరిపి, గర్భగుడిలో పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను అబ్జర్వర్ కు తెలియజేసి, పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బోదనెల్లి గ్రామ శివారు అడవిలోనీ టేకు చెట్లకు రక్షణ లేదు.

- ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే టేకు చెట్లు నరికివేతకు గురి అవుతున్నాయి
- విచారణ జరిపి చెట్లు నరికిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి, విధులను సక్రమంగా పాఠించని సంబంధిత బీట్ అధికారిని సస్పెండ్ చెయ్యాలి
- మండలంలో ఉన్న మిగిలిన బీటుల పరిస్థితి కూడా ఇలాగే ఉందేమో అనే అనుమానం వ్యక్తం అవుతుంది
- మండల పరిధిలోని అన్ని బీటులో పర్యటించి క్షేత్ర స్థాయిలోనీ పరిస్థితిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకునీ ప్రజలకు ఉన్నత అధికారులకు తెలుపుతాం
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**
చర్ల మండల పరిధిలోని బోదనెల్లి గ్రామ శివారు అటవి ప్రాంతాన్ని గురువారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ పార్టీ నాయకత్వం సందర్శించారు . ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ మండలం లోని బోధనెల్లి గ్రామ చివారులోని అటవీ ప్రాంతంలో టేకు చెట్లు విచ్చలవిడిగా గొడ్డలి వేటుకు గురైయ్యాయని ఆయన తెలిపారు.బోధనెల్లి గ్రామ చివారు అటవీ ప్రాంతానికి రక్షణ లేదని ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే టేకు చెట్లు నరికివేతకు గురి అవుతున్నాయని పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్ అన్నారు.సంబంధిత అధికారులు తక్షణమే ఇట్టి విషయమై విచారణ జరిపి టేకు చెట్లను నరికిన సదరు వ్యక్తులపై ఆయా సబంధికులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విధులను సక్రమంగా పాఠించని సంబంధిత బీట్ అధికారిని తక్షణమే సస్పెండ్ చెయ్యాలని అన్నారు మండలంలో ఉన్న మిగిలిన బీటుల పరిస్థితి కూడా ఇలాగే ఉందేమో అనే అనుమానం వ్యక్తం అవుతుంది మండల పరిధిలోని అన్ని బీటులో పర్యటించి క్షేత్ర స్థాయిలోనీ పరిస్థితిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకునీ ప్రజలకు ఉన్నత అధికారులకు తెలుపుతాం అని అన్నారు లూటీ అవ్వుతున్న ప్రజా సంపధనను కాపాడాలని ఆయన అధికారులని డిమాండ్ చేశారు.లేని ఎడల ప్రజా సంపధను లూటీ కాకుండా కాపాడడం కోసం ఉద్యమ బాట పట్టడం ఖాయమని హెచ్చరించారు.

## కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ప్రచారం.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 9,**పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీచేస్తున్న సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు ఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు.గురువారం టేకులపల్లి మండలం బోడు పంచాయతీ ఒడ్డుగూడెంలో ఉపాధి హామీ కూలీల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అన్నీ రంగాలని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతుందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్- బిజెపిలను ఓడించాలని కోరారు. గత ఐదు దశాబ్దాలుగాభూమి భుక్తి విముక్తి కై ప్రజల తరపున నిస్వార్థంగా అనేక ప్రజా సమస్యలపై పోరాడి ఎందరో విప్లవ వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారి త్యాగాల బాటలో పోరాడుతున్న సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీఅభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తు పై ఓట్లేసి గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చింత మంగమ్మ, చింత పాపారావు, చింత కృష్ణ, కుంజ నాగేశ్వరరావు, చింత బాలకృష్ణ,పూనెం మనుమంతరావు, పూనెం కృష్ణ, పూనెం సామ్రాట్, కల్తీ లక్ష్మీనారాయణ,పూనెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘం మద్దతు....

**అధిక మెజార్టీతో గెలిపించుకుందాం...పల్లగొర్ల మోదీరాందేవ్**



**సి కే న్యూస్ (సంపత్) మే 09:**భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘాలు మద్దతు తెలిపారు.భువనగిరిలో ఎస్ వి హెూటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ కు పూర్తిమద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లోక్ సభ నియోజకవర్గ భువనగిరి పార్లమెంట్ పరిధిలో 60 శాతం పైబడి ఉన్న బీసీలు అన్ని కుల సంఘాలు ఏకతాటి పైకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలన్నారు.ఓటు అనే ఆయుధంతో బీసీల సత్తా నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు గతంలో ఎం పి గా పని చేసినా అనుభవం పార్లమెంట్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు బడ్జెట్లో బీసీల వాటా కోసం కొట్లాడే నాయకుడు అన్నారు.భువనగిరిలో బూర దేశంలో బీసీ ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు.రాష్ట్రంలోనూ ఏకైక ఏమ్స్ బోనగిరికి తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందించిన వ్యక్తి విద్యార్థుల కోసం కేంద్రీయ విద్యాలయం పాస్పోర్ట్ సేవాకేంద్రం జాతీయ రహదారులు చేనేత పరిశ్రమలు ఫార్మా కంపెనీలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసినటువంటి వ్యక్తి బూర నర్సయ్య గౌడ్ అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండబోయిన శంకర్, కొత్తపెల్లి బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టెం మధు, సంతోష్ కుమార్, నూచి మహేష్,కొడారి వెంకటేష్,పబ్బల ఎలేషా, పూస సాయిరాం, రాపోలు వినయ్, సంజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పోరిక బలరాం నాయక్ గెలుపు తధ్యం

- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 9,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేరు అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రామ్ చందర్ అన్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని పనిచేయాలి. మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇండియా కుటుమిని గెలిపిద్దాం. బలరాం నాయక్ విజయం కోసం సిపిఐ విస్తృత ప్రచారం చేయాలి. సిపిఐ. సిపిఎం. టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని జి రామ్ చందర్ అన్నారు. దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని పదేళ్ల మోడీ పాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ అబ్బం గడుపుతున్నారని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంట్ సాక్షిగా బిజెపి ప్రభుత్వం మోసం పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్టేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అనేక పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యజమాన్య లకు కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూతులలో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకాషా పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.

## రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



- ఎన్నికల ప్రచారంలో సండ్ర వెంకట వీరయ్య .
- శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కల్లూరులో .

**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలంలో ఏర్పాటుచేసిన నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కల్లూరు బొప్పాన రామరావు ఇంటి వద్ద కల్లూరు, రాళ్ళబంజర, పాయపూర్, నారాయణపురం, కొర్లగూడెం, పుల్లయ్య బంజార, హనుమతండా గ్రామాల నాయకులతో చిన్నకోరుకొండి గ్రామంలో పెద్దకొరికొండి, తెలగారం , మార్లపాడు, వెన్నవల్లి, పోచారం గ్రామంలో నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి శుక్రవారం కల్లూరులో నామా నాగేశ్వరావు రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లోని వారి పరిధిలోని బూత్ లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ప్రతి ఓటర్ ని కలుసుకొని ఓట్లను అభ్యర్థించాలని, ప్రతి ఓటర్ ని గుర్తించి ఓటింగ్లో భాగస్వామ్యం కల్పించే విధంగా బూత్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రేణులు పనిచేయాలని తెలిపారు. మొదటి వియంలోని మొదటి క్రమసంఖ్య నామా నాగేశ్వరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఓటర్ కి కలుసుకొని తెలపాలన్నారు. అమలు కానీ హామీలతో మోసగించిన కాంగ్రెస్ పార్టీ పనితీరుని వివరించి ఓట్లను అభ్యర్థించాలని తెలిపారు.

## బీ జే పీ విజయానికి మా సయ శక్తుల కృషి చేస్తం.

- సత్తుపల్లి తెలుగుదేశం పార్టీ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ మరియు ఖమ్మం జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం సందేశం తో ఈనెల 13 నా జరగనున్న పార్లమెంటు ఎన్నికలో బీజేపీ టీడీపీ పొత్తు కుదిరిన నేపథ్యంలో మేము తెలుగుదేశం పార్టీ తరపున బహిరంగ మద్దతు తెలియజేస్తున్నాము అని సత్తుపల్లి టిడిపి పార్టీ శ్రేణులు తెలియజేసినారు. ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోదరావు విజయానికి మా శయ శక్తుల కృషిచేస్తం అని తెలియజేస్తున్నాము.
ఈ సమావేశంలో మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ.వెంకట రామారావు,వినుకొండ.రమేష్, తిమ్మిడీ.రాంబాబు,మల్లూరు.మోహన్,రాచర్ల చంద్రశేఖర్, కొంగల.చెన్న కేశవ, ఉండవల్లి.శ్రీకాంత్ ,బిజెపి జిల్లా నాయుడు రాఘవరావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కరని వీరాంరాజు,సత్తుపల్లి మండలం అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆచంటీ. నాగ స్వామి పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన టేకులపల్లి మండల నాయకులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 9,**ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ ఆదేశానుసారం మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ గురువారం టేకులపల్లి మండల కాంగ్రెస్ నేతలు టేకులపల్లి లో ప్రచారం నిర్వహించారు.
ఈసందర్భంగా ఉపాధి హామీ కార్మికుల వద్ద కు వెళ్లి ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య 4లో గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజినీ,నియోజకవర్గ మైనారిటీ నాయకులు అఫ్రోజ్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్,మాజీ మండలాధ్యక్షులు బండ్ల శ్రీనివాస్,నాయకులు నర్సింగ్ లక్షయ్య,మూడ్ సంజయ్,రావూరి సతీష్,ధర్మ,రజియా,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం...



**సి కే న్యూస్ (సంపత్) మే 09:** ఆలేరు పట్టణంఅ 4వ వార్డులో ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఆదేశానుసారం భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని ఆలేరు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమం లో 4వ వార్డు కౌన్సిలర్ గుత్త శమంతరెడ్డి, సీనియర్ నాయకులు బానూరి శేషు, బరిగే శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కూరెళ్ల ఉదయ్ గౌడ్, ఆలేటి సతీష్,మొరిగాడి సిద్దులు,బీజని శివకుమార్, సిద్దు,నరేందర్,యాదగిరి,ఆలేటి విక్రమ్, నిలయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## ఇంటి, ఇంటికి ప్రచారం నిర్వహించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, పొంగిలేటి శ్రీలక్ష్మి.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** గురువారం స్థానిక మసీద్ రోడ్ లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, పొంగులేటి శ్రీ లక్ష్మి ఇంటి, ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచే పథకాలను వివరించి ప్రచారం నిర్వహించినారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే కాంగ్రెస్ కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచే అభివృద్ధి పథకాలను వివరిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం నుండి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ అందించాలని ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మే 9**
కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.చౌటుప్పల్ మండల కేంద్రములో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టబోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, మెజార్టీ పెంచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# కొల్లూరు బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు...

**సి కే న్యూస్ (సంపత్) మే 09:** టిపిసిసి ప్రధాన కార్యదర్శ జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ఆలేరు మండల అధికార ప్రతినిధి కోటగిరి ఆంజనేయులు గౌడ్,కొల్లూరు మాజీ సర్పంచ్ గాజుల నర్సయ్య యాదవ్, కొల్లూరు మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు కొల్లూరు గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కోటగిరి అంజయ్య గౌడ్ కోటగిరి ఉప్పలయ్య గౌడ్ కోటగిరి నర్సింలు గౌడ్ డాక్టర్ నరసింహా చారి చిన్నం శీను చిన్నం సిద్ధులు గ్యాదపాక కిష్టయ్య టీఆర్ఎస్ యూత్ నాయకులు కోటగిరి మహేష్ గౌడ్ కాన్రాజు నరేష్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..ఈ కార్యక్రమంలో ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ ఆలేరు మండల అధ్యక్షురాలు యాదపాక దీప మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య తెడ్డు ఆంజనేయులు గాజుల దశరథ బండి పరమేష్ గవ్వల పాండు అచ్చిన బిక్షపతి గ్యాదపక యాదగిరి మాజీ పాలసెంటర్ చెర్మెన్



కొంతం సతీష్ యూత్ నాయకులు ఎండి మస్తాన్ బరపటి నర్సింగ్ కాన్రాజు ఉమేష్ బారపాటి అర్జున్ గ్యాదపాక అజయ్ మరియు కాంగ్రెస్ పార్టీ కొల్లూరు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ప్రచారం.



**చేగుంట మే 09 ( సి కే న్యూస్ )**
ఆరు గ్యారంటీలలో ఐదింటిని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ
ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తుంది
ఉపాధి హామీ కూలీలకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాగానే 400 రూపాయలు కూలీ డబ్బులు పెంచడం జరుగుతుంది
దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోనీ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారిని గెలిపించాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,టెలికాం బోర్డ్ మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెలుపుల యాదగిరి ముదిరాజ్, వెలుపుల నాగరాజు, వేల్పుల దుర్గయ్య, పెద్దోళ్ల ఎల్లయ్య, పెద్దోళ్ళు అంజయ్య, గోపరి రమేష్, పొట్టేళ్ల పరుశరాములు, పొట్టేళ్ల స్వామి, గోపరి బాలయ్య, గడ్డం చంద్రయ్య, గడ్డం శ్రీను, నీలా అంజయ్య, గోపరి చంద్రయ్య, వెలుపుల కనకరాజు, గోపరి కిష్టయ్య, అందోల్ సాయిలు, గోషిక రామయ్య, అందులో ఎల్లయ్య, పొట్టేల దుర్గయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .....

# బూర నర్సయ్యగౌడ్ విజయం తథ్యం .

**బిజెపి పార్టీ సంఘం గ్రామం కొప్పుల యాదిరెడ్డి జిల్లా కార్యదర్శి.**

**సి కె న్యూస్ వలికొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 9.**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ బహిరంగ సభ కు.
ముఖ్య అతిథులుగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగించారు.
బోనగిరి బిజెపి పార్టీ అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరినారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏం లేదని. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 6. గ్యారంటీలు అమలు చేయలేని సంక్షేమ పథకాలు నమ్మవద్దని. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని. టిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ. మాయమాటలు నమ్మి మోసపోవద్దని. మోసపోతే గోసపడతారని. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బుర్ర నరసయ్య గౌడ్ గెలుపు మరియు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా ఏర్పాటు చేయిస్తానని. మాధవి ఇచ్చినారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం గ్రాండ్గా సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి జిల్లా నాయకులు బండారపు లింగస్వామి.దంతూరి సత్తయ్య గౌడ్. మండల నాయకులు బోళ్ల సుదర్శన్ బచ్చు శ్రీనివాస్ కొప్పుల యాదిరెడ్డి మంద నరసింహా . కందుల తానేష్ గౌడ్ రాచకొండ కృష్ణ వెలిమినేటి వెంకటేష్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దద్దరిల్లినా బోనగిరి జనసభ.



**బిజెపి పార్టీ సంఘం గ్రామం కొప్పుల యాదిరెడ్డి జిల్లా కార్యదర్శి.**



**సి కె న్యూస్ వలికొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 9.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ బహిరంగ సభ కు. ముఖ్య అతిథులుగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగించారు.
బోనగిరి బిజెపి పార్టీ అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరినారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏం లేదని. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 6. గ్యారంటీలు అమలు చేయలేని సంక్షేమ పథకాలు నమ్మవద్దని. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని. టిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ. మాయమాటలు నమ్మి మోసపోవద్దని. మోసపోతే గోసపడతారని. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బుర్ర నరసయ్య గౌడ్ గెలుపు మరియు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా ఏర్పాటు చేయిస్తానని. మాధవి ఇచ్చినారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం గ్రాండ్గా సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి జిల్లా నాయకులు బండారపు లింగస్వామి.దంతూరి సత్తయ్య గౌడ్. మండల నాయకులు బోళ్ల సుదర్శన్ బచ్చు శ్రీనివాస్ కొప్పుల యాదిరెడ్డి మంద నరసింహా . కందుల తానేష్ గౌడ్ రాచకొండ కృష్ణ వెలిమినేటి వెంకటేష్ పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘం మద్దతు

- అధిక మెజార్టీతో గెలిపించుకుందాం
- పల్లగొర్ల మోదీరాందేవ్.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 9.**
భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘాలు మద్దతు తెలిపారు భువనగిరిలో %ంజ%హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ కు పూర్తిమద్దతు ప్రకటించారు వారు మాట్లాడుతూ 2024 లోక్సభ నియోజకవర్గ భువనగిరి పార్లమెంట్ పరిధిలో 60 శాతం పైబడి ఉన్న బీసీలు అన్ని కుల సంఘాలు ఏకతాటి పైకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలన్నారు ఒట్టు అనే ఆయుధంతో బీసీల సత్తా నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు గతంలో %వీూ%గా పని చేసినా అనుభవం పార్లమెంట్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు బడ్జెట్లో బీసీల వాటా కోసం కొట్లాడే నాయకుడు అన్నారు భువనగిరిలో బూర దేశంలో బీసీ ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు రాష్ట్రంలోనూ ఏకైక ఏమ్స్ బోనగిరికి తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందించిన వ్యక్తి విద్యార్థుల కోసం కేంద్రీయ



విద్యాలయం పాస్పోర్ట్ సేవాకేంద్రం జాతీయ రహదారులు చేనేత పరిశ్రమలు ఫార్మా కంపెనీలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసినటువంటి వ్యక్తి బూర నర్సయ్య గౌడ్ అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండబోయిన శంకర్, కొత్తపెల్లి బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టెం మధు, సంతోష్ కుమార్, నూచి మహేష్,కొడారి వెంకటేష్,పబ్బుల ఎలేషా, పూస సాయిరాం, రాపోలు వినయ్, సంజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో ఊదరి మహేష్ జన్మదిన వేడుకలు

## ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)మే 9**
చౌటుప్పల్ పరిపాలక కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యువజన నాయకులు ఊదరి మహేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఊదరి మహేష్ ను ఆశీర్వదించి కేక్ తినిపించారు. భవిష్యత్తులో చక్కటి రాజకీయ నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. నాయకులు కాంగ్రెస్ పార్టీకి ఊదరి మహేష్ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఊదరి మహేష్ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, బాలు మహేందర్, మోగుదాల రమేష్ గౌడ్, చౌటుప్పల్ మండలం నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గేల్పించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బయ్యారం ఉక్కు కర్మాగారం తెచ్చే బాధ్యత నాది

మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి మే 9,**
బుధవారం ఇల్లందు నియోజకవర్గ బయ్యారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ఇల్లందు నియోజకవర్గ బయ్యారం మండల ప్రజలకు కోరారు
ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ బయ్యారం ఉక్కు కర్మాగారం తెచ్చే బాధ్యత తనదే అని అన్నారు ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య 4లో గల చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్ధించారు ఈ కార్యక్రమం లో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సి పి ఐ నాయకులు, బయ్యారం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మట్టి తవ్వకాలపై చర్య తీసుకోండి.

- రారున్న ప్రమాదం నుంచి మమ్ములని కాపాడండి.
- అధికారులకు మొరపెట్టుకున్న వేశ్యకాంత చెరువు ఆయకట్టు రైతులు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సత్తుపల్లి పట్టణములోని వేశ్యకాంత చెరువు ఆయకట్టు రైతులు నమస్కరించి చెరువు కట్ట వద్ద అక్రమంగా మట్టిని తవ్వుతున్నారని అధికారులతో తమ వేదనను తెలియజేస్తూ దరఖాస్తును అందజేసినారు.
అసలు విషయానికి వెళితే దమ్మపేట మండలం, నారాచం గ్రామానికి చెందిన చీకటి బసవయ్య అనువ్యక్తి ప్రొక్లెయిన్ ద్వారా సత్తుపల్లి పట్టణములోని 'వేశ్యకాంతల చెరువు' కట్ట లోపల అనేక చోట్ల 10అడుగుల లోతు గోతులు పెట్టి అక్రమంగా మట్టి తొలిస్తున్న దానిపై తగు చర్యలు తీసుకొనుట గురించి.
రైతులు మాకు సత్తుపల్లి పట్టణములోని వేశ్యకాంత చెరువు క్రింద వ్యవసాయ భూములు కలవు అని ఈ చెరువు నీటి ద్వారా పూర్వము నుండి మా భూములు సాగుచేసుకుంటున్నాము అని ఈ చెరువు కట్ట గతంలో రెండుసార్లు తెగడం వల్ల మా భూములకు సాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాము అని దమ్మపేట మండలం, నారాచం గ్రామానికి చెందిన చీకటి బసవయ్య అనువ్యక్తి ప్రొక్లెయిన్ ద్వారా గత కొంత కాలంగా వేశ్యకాంతల చెరువు కట్టకు లోపల వైపు సుమారు 10 అడుగుల లోతు పెద్ద పెద్ద గోతులు పెట్టి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తోలిస్తున్నాడు. దీని వల్ల రాబోవు వర్షాలకు చెరువు నిండినప్పుడు గోతులున్న ప్రదేశంలో చెరువుకట్ట పలచబడి, కట్ట తెగిపోయి చెరువులో నీరు వృధాగా వెళ్లడమే కాకుండా, మా భూములకు సాగునీరు లేక మా భూములు బీడు పెట్టే పరిస్థితి వస్తుంది.
కావున తమరు దయతో పై విషయము పరిశీలించి, సత్తుపల్లి- వేశ్యకాంతల చెరువు కట్టకు లోపల వైపు అక్రమంగా గోతులు పెట్టి మట్టి తోలిస్తున్న చీకటి బసవయ్య పైన తగు చర్యలు తీసుకొని, మాకు న్యాయం చేయగలరని ప్రార్ధన అంటూ రైతులు అధికారులకు విన్నవించుకున్నారు.

# రఘురాం రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేపట్టాలి.

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకి జిల్లాలో స్థానం లేదు.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,** కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. మతతత్వ, కార్పొరేట్ విధానాలతో బిజెపి, అహంకార, దోపిడీ విధానాలతో బిఆర్ఎస్ ప్రజల విశ్వాస్వాన్ని కోల్పోయాయని, ఖమ్మం జిల్లాలో ఆ పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితోలో లేరన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడం ఖాయమని, పార్లమెంటులో జిల్లా ప్రజల వాహిని వినిపించేందుకు రఘురాం రెడ్డిని గెలిపించాలని అందుకోసం ప్రజా క్షేత్రంలో బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులూ చంద్రగిరి శ్రీనివాస రావు, ముత్యాల విశ్వనాధం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాసన్, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వి. పూర్ణచందర్ రావు, అడుసుమిల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న వేములకొండ కాంగ్రెస్ కార్యకర్తలు.

- గ్రామ శాఖ ఆధ్వర్యంలో. వలిగొండ మండలం.



సీకే న్యూస్ వలిగొండ ప్రతినిధి బాలరాజు మే 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం ఆధ్వర్యంలో శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

- శివమహా దేవాలయ కమిటీ చైర్మన్ బండమీది ఎల్లయ్య



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మే 9:కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శివమహా దేవాలయ కమిటీ చైర్మన్ బండమీది ఎల్లయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కనీసం పోటీ ఇచ్చే పరిస్థితిలో కూడా లేరన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టడంఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రికార్డు స్థాయిలో మెజార్టీతో గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలి



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య) దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయ విధంగా పార్టీలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే అని మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని గూడూరు నియోజక వర్గ వై సీపీ అభ్యర్థి ఓటర్లను అభ్యర్థించారు.గూడూరు నియోజకవర్గం గూడూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో నిర్వహించి బారి ర్యాలీ లో ఆయన పాల్గొని . గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తి గెలుపుకు మద్దతుగా భారీ రోడ్ షో చేపట్టి విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మేరిగా మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకునే చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలతో మోసపూరిత మాటలతో ఓట్లు అభ్యర్థిస్తున్నాడని, పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించి ఓట్లు అడుగుతున్న జగన్మోహన్ రెడ్డిల మధ్య బేరీజు వేసుకుని ఓట్లు వేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిధులు కేటాయించి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. పేద ప్రజలకు చేసిన ఒక పథకం పేరుకూడా చెప్పుకోలేని నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. మేగ్ 13 జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేరిగ మురళి,ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురుమూర్తి లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తి గెలిపించాలని కోరారు.

## భారీ మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం

మండల కాంగ్రెస్ నాయకుడు పాక చిరంజీవి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) మే 9:భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం తథ్యమని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ నాయకుడు పాక చిరంజీవి ధీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల నమ్మకాన్ని చూరగొందన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే ధ్యేయంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైందని, మెజార్టీని పెంచే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అబద్ధాలు చెప్పడంలో బాబు దిట్ట

**మోసం, మధ్య పెట్టడమే ఆయన నైజం**

**పచ్చ పత్రికల్లోలో ఇంకెన్నాళ్లీ అబద్ధపు రాతలు**

**పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా ఏమి చేయలేని కురుగొండ్ల ఓట్లు ఎలా అడుగుతారు**

**అల్తూరుపాడు రిజర్వాయర్ పనులు ఆపిన అప్పటి ఎమ్మెల్యే ఆనం చర్యలపై ప్రతిపక్ష టీడీపీ ధర్నాలు, ప్రెస్మీట్లో ఎందుకు లేవో కురుగొండ్ల సమాధానం చెప్పాలి**

**విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు ధ్వజం**



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య)అబద్ధాలు చెప్పడం, ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడంలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దిట్ట అని వైఎస్ఆర్సిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు తెలియజేశారు, స్థానిక అయిన నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో విలేకరులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో టిడిపి ఓటర్లకు 2000 రూపాయలు పంచడంలో ముందు ఉందని ప్రముఖంగా ప్రచురించారన్నారు. ఇదే నిజమైతే ఓటర్లకు డబ్బు పంపిణీ నేరం గా పరిగణించే ఎన్నికల కమిషన్ సుమోటోగా స్వీకరించి ఆ పార్టీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అబద్ధమైతే తప్పుడు కథనాలను వడ్డించే ఆంధ్రజ్యోతిపై చర్యలు చేపట్టాలన్నారు. ఆంధ్రజ్యోతికి తీసిపోని విధంగా ఈనాడు దినపత్రికలో కలువాయి జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి టిడిపిలో చేరారని రాయడం, దానిని ఆయన ఖండించి వైసిపి అభ్యర్థి నేదురుమల్లి విజయానికి కృషి చేస్తున్నట్లు విలేకరుల సమావేశం పెట్టినా ఈనాడులో ఆ వార్త గాని, తప్పుగా ప్రచురించామని వివరణ గాని ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇప్పటివరకు టిడిపి కండువా కప్పుకొని వెలికంటి రమణారెడ్డి టిడిపిలో చేరారని రాయడం ఏమంటున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చదువుతో పదవులు పొందిన ఏఎంసీ చైర్మన్లు, పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ను వారి పదవీకాలం ముగిసిన తర్వాత టిడిపిలో చేరారని, ఈనాడులో మాత్రం వారిని ఇప్పటికీ పదవుల్లో ఉన్నట్లే రాయడం ఆ దినపత్రిక కు తగునా అని ప్రశ్నించారు. అబద్ధపు రాతలను ఇంకా ఎన్నాళ్లు రాసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తారని ధ్వజమెత్తారు.

ఇంకా ఏమన్నారంటే....

- 2014లో బాబు వస్తే జాబు వస్తుందని, జాబు రాకపోతే రూ రెండు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఓదరగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన చంద్రబాబు నేడు మళ్లీ నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని హామీ ఇస్తుంటే యువత ఎలా నమ్ముతారన్నారు.
- అప్పట్లో రూ 1000 ఉన్న పింఛన్ ను అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ 2000 ఇస్తానని హామీ ఇచ్చిన వెంటనే ఎన్నికలకు నెల ముందు 2000 చేసిన బాబు ఇప్పుడు 4000 ఇస్తానన్నా ప్రజలు విశ్వసించరన్నారు.
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అమ్మఒడి, వాలంటీర్ వ్యవస్థ, ఇంటికే పింఛన్ వంటి పథకాలను విమర్శించిన బాబు ఎన్నికల వేళ వాటినే మరింత మెరుగ్గా అమలు చేస్తాననడం పరోక్షంగా సీఎం వైఎస్ జగన్ పథకాలు మంచివనే ఒప్పుకోవడం కాదా అన్నారు.
- కష్టాల్లో ఉన్న రైతులను రుణమాఫీ పేరుతో వంచించి అధికారం రాగానే ఆ హామీని తుంగలో తొక్కి న చంద్రబాబు నేడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నా రైతు భరోసాని మరింత పెంచి ఇస్తానని హామీ వస్తున్నారని తెలిపారు.
- సాగు ఖర్చులకు ముందుగానే రైతు భరోసా ద్వారా ఆదుకుంటూ రైతులను అప్పులు పాలు కాకుండా చూస్తున్న సీఎం వైఎస్ జగన్ పాలనలో ధాన్యంకు మరింత గిట్టుబాటు ధర, మంచిది దిగుబడి అంది రైతులు సంతోషంగా ఉన్నారన్నారు
- చంద్రబాబు కరువు కవల పిల్లలని విమర్శించారు.
- ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కురుగొండ్ల విఫలం...
- పదేళ్లపాటు వెంకటగిరి ఎమ్మెల్యేగా పనిచేసిన కురుగొండ్ల రామకృష్ణ ఆయన హయాంలో వెంకటగిరిలో ఎటువంటి శాశ్వత అభివృద్ధి జరగలేదని, 2019 నుండి ప్రతిపక్ష నాయకుడిగా అల్తూరుపాడు రిజర్వాయర్ పనులు ఆపిన అప్పటి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తీరుపై ఎందుకు పోరాటం చేయలేకపోయారని నేదురుమల్లి ప్రశ్నించారు
- 2004లో అప్పటి మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ 2005లో వెంకటగిరిని మున్సిపాలిటీ చేసి, 2006లో దూర దృష్టితో వెంకటగిరి ప్రజలకు రాబోయే 20 ఏళ్లు తాగునీటి అవస్థలు ఉండకూడదు అన్న లక్ష్యంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించారన్నారు.
- ఆ తర్వాత అధికారంలో ఉన్న కురుగొండ్ల ఆ పథకం మరమ్మత్తులు సైతం చేయలేక వాటర్ ప్లాంట్ పెట్టి అపర భగీరథుడుగా తన కేడర్ తో కీర్తింప చేసుకున్నాడని విమర్శించారు
- 50 ఏళ్లకే నాలుగు వేలు పింఛన్, యువతకు 20 లక్షల ఉద్యోగాలంటూ దినపత్రికల్లో రాయించుకున్న కురుగొండ్ల ఇది రాష్ట్రవ్యాప్తంగా అమల్లో ఉంటుందా వెంకటగిరికే పరిమితమా వివరించాలన్నారు
- వాలంటీర్లను నీచంగా విమర్శించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడు వాలంటీర్లకు 10,000 వేతనం ఇస్తామంటున్నారు టిడిపి తో జత కట్టారు అన్నారు.
- ఇప్పుడు ఉంది ఎన్టీఆర్ రక్తం చూసిన టిడిపి...
- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్పర్సన్ జింక విజయలక్ష్మి
- చేనేతలు ను ఆదుకున్న దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును తమ కుటుంబ సభ్యునిగా భావించి టిడిపికి అండగా ఉండేవారని, అయితే ఇప్పుడున్నది ఎన్టీఆర్ రక్తాన్ని చూసిన చంద్రబాబు టిడిపి అని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్పర్సన్ జింక విజయలక్ష్మి విమర్శించారు. ఎన్టీఆర్ రూ 1కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలతో నిరుపేదలైన చేనేతలను ఆదుకున్నారని, చంద్రబాబు నాయుడు చేనేతల కోస్తున్న సబ్సిడీలను నిలుపుదల చేసి ఆ రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేనేతలను ఆదుకునేందుకు ప్రతి ఏటా వైయస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా 24000 అందిస్తూ నేత పనులకు పెట్టుబడి సహాయంగా ఆదుకుంటున్నారన్నారు. వెంకటగిరి ప్రాంత చేనేతలను ఆదుకునేందుకు నేదురూమల్లి రామ్ కుమార్ రెడ్డి చొరవ ప్రశంసనీయమన్నారు
- చేనేతలకు అండగా నేదురుమల్లి ఇస్తున్న హామీలు ను ఆమె వివరించారు...
- పెంచలకోన ఏర్పేడు జాతీయ రహదారిని ఆనుకొని జగనన్న కాలనీ వద్ద వెంకటగిరి చేనేతల ఉత్పత్తుల నమ్ముకునేందుకు స్టాల్ ను ఏర్పాటు చేసి తిరుమల శ్రీకాళహస్తి వెళ్లే యాత్రికులకు వెంకటగిరి చీరలు అందుబాటులోకి తీసుకోరానున్నారు.
- జగనన్న కాలనీలో నేత పనిచేసే వారికి అల్లుపట్టేందుకు వీలుగా ఎకరా స్థలంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు
- మోటార్ ద్వారా మగ్గం పనులు చేసే వారికి విద్యుత్ రాయితీ, నిబంధనల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు కట్టుకున్న నేత పనులు చేసే వారికి అన్ని ప్రభుత్వ పథకాల వర్తింపు అంటే ఎలా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధిస్తానని రామ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజన్ తరహాలో వెంకటగిరిలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆలోచన ధోరణి ఉందని ఆయన ఆధ్వర్యంలో వెంకటగిరి ఎంతో అభివృద్ధి సాధించి నందిని ఆశాభావం వ్యక్తం చేశారు. నెదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు చేనేత కార్మికులు సంఘటితంగా కృషి చేయాలని కోరారు.

## “సర్వేపల్లి లో మూడవసారి వైకాపా జెండా ఎగరేస్తున్నాం”

- “కాకాణి కి ఘన విజయం ఖాయం”
- “కాకాణి కి భారీ మెజారిటీ సాధించి మరోసారి అసెంబ్లీకి పంపనున్న సర్వేపల్లి ప్రజలు”
- “మంత్రి కాకాణి ప్రచారానికి విశేష స్పందన”
- “వేలాదిగా తరలివచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికిన మనుబోలు మండల కేంద్రం ప్రజలు”
- “బిజెపి లాంటి మతతత్వ పార్టీతో జత కలిసిన టిడిపి, జనసేన కు మద్దతు ఇవ్వమంటున్న అన్ని వర్గాల ప్రజలు”
- “సోమిరెడ్డి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక విమర్శలకు పరిమితం అవుతున్నాడు”
- “సోమిరెడ్డి అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. డబ్బులు వసూళ్లకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నాడు”
- “సోమిరెడ్డి సర్వేపల్లి ని అడ్డుపెట్టుకొని 10 తరాలకు సరిపడా దోచుకున్నాడు”
- మనుబోలు మండలంలో మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం”
- మంత్రి కాకాణి కి జేజేలు పలికిన ప్రజలు



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య)

గజమాలలు, తీన్మార్, తప్పెట్లు, మంగళహారతులతో మంత్రి కాకాణి కి ఘన స్వాగతం పలికిన మనుబోలు మండల కేంద్రం ప్రజలు

మనుబోలు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వేలాదిగా తరలివచ్చి మంత్రి కాకాణి కి ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలుమనుబోలు చరిత్రలో ఇంతవరకూ ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్న సందర్భమే లేదని విస్తుపోతున్న విశ్లేషకులుమంత్రి కాకాణి ఎన్నికల ప్రచారంలో భారీగా పాల్గొన్న రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలుముఖ్యమంత్రిగా జగన్ మళ్ళీ రావాలి.. శాసన సభ్యునిగా కాకాణి మళ్లీ గెలవాలి అంటూ హోరెత్తిన నినాదాలుమాకు అందుబాటులో ఉండి మా అభివృద్ధికి కృషి చేసిన మీ వెంటే ఉంటామంటూ మంత్రి కాకాణి కి భరోసా ఇచ్చిన గ్రామస్తులుసర్వేపల్లి నియోజకవర్గంలో చివరి ఆయకట్టతో పాటు ప్రతి సెంటు భూమికి సాగునీరు అందించామన్న మంత్రి కాకాణిబండేపల్లి కాలువంటూ సోమిరెడ్డి తమను మభ్య పెట్టాడని, ఏనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో సాగునీరు అందించలేదన్న రైతులుసోమిరెడ్డి హయాంలో ఏనాడు సాగునీరు సంపూర్ణంగా అందించిన పరిస్థితి లేదుతరతరాలుగా ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించామని పేర్కొన్న మంత్రి కాకాణిరైతులు సాగు చేసుకుంటున్న భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చామని పేర్కొన్న మంత్రి కాకాణితెలుగు గంగ కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసామని తెలిపిన మంత్రి కాకాణినాడు నేడు పనులతో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ హంగులను తీసుకొని వచ్చామని తెలిపిన మంత్రి కాకాణిమంత్రి కాకాణి చేసిన అభివృద్ధి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు అందించిన సంక్షేమంకు ఆకర్షితులవుతున్న ప్రజలుసర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి 50 వేల ఓట్లతో విజయం సాధించడం ఖాయం అంటున్న అన్ని వర్గాల ప్రజలుగ్రామ ప్రజలకు అసంతృప్తి అనేది కలగకుండా పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాల అందించి మంత్రి కాకాణి మా గుండెల్లో నిలిచిపోయారంటున్న గ్రామస్తులుసోమిరెడ్డి మిల్లర్ ల దగ్గర 50 కోట్ల రూపాయలు ముడుపుల మింగి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించకుండా రైతుల నడ్డి విరిచాడుమంత్రి కాకాణి రైస్ మిల్లర్ లను, దళారులను, వ్యాపారులను దరి చేరనివ్వకుండా.. మద్దతు దరకన్నా 30% అధికంగా రైతులకు ధాన్యాన్ని అమ్ముకునే వెసులుబాటు కల్పించారుపట్టాదారు పాస్ బుక్కులు, అసైన్మెంట్ పట్టాలు అందించి రైతుల పట్ల ఉదారతను చాటుకుని రైతులకు అండగా నిలిచిన మంత్రి కాకాణికరోనా కష్టకాలంలో సర్వేపల్లి ప్రజల వెన్నంటే ఉన్న మంత్రి కాకాణికరోనా కష్టకాలంలో సోమిరెడ్డి ముఖం చాటేసి అడ్రస్ లేడుకరోనా కష్టకాలంలో 3 కోట్ల రూపాయలు విలువైన బియ్యం, వంటనూనె పంపిణీ చేశాంకరోనా కష్టకాలంలో మృత్యువును సైతం లెక్కచేయకుండా ప్రజల వెంటే ఉన్న మంత్రి కాకాణిసోమిరెడ్డి నీరు చెట్టు, రైతు రథం పేరిట అవినీతికి పాల్పడి రైతులను అడ్డుపెట్టుకొని దోచుకుతిన్నాడుసర్వేపల్లి లో గ్రామాలన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అన్ని మౌలిక వసతులను మరింత మెరుగుపరిచిన మంత్రి కాకాణి కే మా ఓటు అంటున్న అన్ని వర్గాల ప్రజలుతాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పైప్ లైన్ లను ఏర్పాటు చేసిన కాకాణి కి జై కొడుతున్న సర్వేపల్లి ప్రజలుదేశంలో ఎక్కడా లేనివిధంగా 3 వేలు పెన్షన్ అందిస్తున్నామన్న మంత్రి కాకాణిపేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు అమలు చేశామన్న మంత్రి కాకాణిఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి వెంటే ఉంటామంటున్న సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు”లిమోసపూరితమైన హామీలను ఇస్తున్న చంద్రబాబును నమ్మవద్దన్న మంత్రి కాకాణి”లిరైతులకు సంబంధించి రుణమాఫీ అని మోసం చేసిన చంద్రబాబుడ్వాక్రా రుణాలు మాఫీ అని హామీ ఇచ్చి మహిళలను మోసం చేసిన చంద్రబాబు

ప్రతి ఇంటికి ఉద్యోగం లేదా ఉద్యోగ భృతి అని యువతను మోసం చేసిన చంద్రబాబువాలంటీర్లు ఇళ్ల దగ్గరకు వెళ్లి పెన్షన్ లు ఇస్తుంటే చంద్రబాబుఅడ్డుకున్నాడుచంద్రబాబు వాలంటీర్ లపై చేసిన ఫిర్యాదుతో వికలాంగులు, వృద్ధులు తమ నెలవారి పెన్షన్ కోసం అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు నిలబెట్టుకున్నారుహామీలు ఇచ్చి మోసం చేసేన చంద్రబాబు కావాలా లేదా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న జగన్ మోహన్ రెడ్డి గారు కావాలా ప్రజలే నిర్ణయం తీసుకోవాలి”నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారితో పాటు తనను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డాఎం కాకాణి గోవర్ధన్ రెడ్డి

# బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గారిని గెలిపించుటకై ముఖ్య నాయకుల సమావేశం

- మాజీ ఎమ్మెల్యే శ్రీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు
- టెస్కాబ్ వైస్ చైర్మన్ శ్రీ గొంగడి మహేందర్ రెడ్డి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :మూటకొండూర్ మండలం కేంద్రంలోని మహాలక్ష్మీ గార్డెన్ లో భువనగిరి పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల, కార్యకర్తల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్య శ్రీమతి గొంగిడి సునీతమహేందర్ రెడ్డి గారు, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ క్యామ మల్లేశ్ గారు, టెస్కాబ్ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గార్ల తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ గారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్య శ్రీ బూడిద బిక్షమయ్య గౌడ్ గారు, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త శ్రీ గుజ్జ యుగేందర్ రావు,మదర్ డైరి చైర్మన్ శ్రీ లింగాల శ్రీకర్ రెడ్డి గారు, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొట్ల యాదగిరి గారు, యమ్.పి.పి పైళ్ళ ఇందిరాసత్యనారాయణ రెడ్డి గారు,జడ్పీటిసి శ్రీ పల్లా వెంకట్ రెడ్డి గారు, రైతుబంధు చైర్మన్ శ్రీ భూమండ్ల ఐలయ్య గారు, సీనియర్ నాయకులు శ్రీ దూదిపాల రవీందర్ రెడ్డి గారు, శ్రీ సుదగాని రాందాసు గౌడ్ గారు మండల ప్రధాన కార్యదర్శులు శ్రీ సిరిబోయన నర్సింగ్ యాదవ్ గారు, శ్రీ ఎగ్గిడి క్రిష్ణ గారు, శ్రీ ఎర్ర మల్లేష్ యాదవ్ గారు,మాజీ వైస్.యమ్.పి.పి బాల్ద లింగం గారు, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీ అనంతుల జంగారెడ్డి గారు, మండల కోఆప్షన్ సభ్యులు శ్రీ యమ్.డి బురాన్ గారు, యమ్.పి.టి.సి శ్రీ పన్నాల అంజిరెడ్డి గారు,నాయకులు భూమండ్ల యాదయ్య గారు, భూమండ్ల సుధీర్ గారు మరియు వివిధ గ్రామాల యమ్.పి.టి.సి లు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన, విద్యార్థి మరియు సోషల్ మీడియా విభాగాల నాయకులు తదితరలు పాల్గొన్నారు



## చీరాల డిఎస్పి పై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన ఆమంచి.



మే 9 సి కె న్యూస్ బాపట్ల ప్రతినిధి :చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పై చీరాల మాజీ ఎంఎల్ఏ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ గురువారం ఎన్నికల పరిశీలకులు పరిమిళ్ సింగ్ మరియు పోలీసు పరిశీలకులు అయ్యప్పన్ లకు ఫిర్యాదు చేశారు బేతపూడి ప్రసాద్ డీఎస్పీ గా వ్యవహరించకుండా ఎంఎల్ఏ బలరాం కు తొట్టుగా ఒక కార్యకర్తగా వ్యవహరిస్తున్నారు అని ఫిర్యాదు చేశారు డీఎస్పీ ప్రసాద్ పై తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవలని కోరగా విచారణ జరిపిస్తామని పరిశీలకులు హామీ ఇచ్చారని చెప్పారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో బిల్లుపాడు లో ఎన్నికల ప్రచారం

హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



ఖమ్మం / తల్లాడ /మే 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. గురువారం తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓట్లు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ఖమ్మం జిల్లాను బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలను కోరారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, రామప్పరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, రాయల రాము, అన్నారుగూడెం మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, గ్రామ నాయకులు రమేష్, ఎల్లంకి వెంకటయ్య, రాకేష్, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ బిజెపిని నమ్మొద్దు రెండు ఒకటే నన్ను గెలిపించండి అభివృద్ధి చేస్తా:చామల

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించి అంగడి బజార్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ దుర్మార్గమైన పాలన కొనసాగించిన కెసిఆర్ ని ఎలాగైతే ఇంటికి పంపించామో కేంద్రంలో కూడా మత ప్రచారం చేస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టె బిజెపినీ అధికారం దింపాలని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు.గతంలో ఎన్నికల ముందు మీ అందరూ ఖాతాలు ఓపెన్ చెయ్యండి అని ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు డబ్బులు వేస్తారని నరేంద్ర మోడీ చెప్పిన మాయ మాటలు ఎటుపోయాయని ప్రశ్నించారు.రైతులు మీద నల్ల చట్టాలు తెచ్చి రైతులు చనిపోయే విధంగా చేసినందుకు ఓటు అడిగే హక్కు నరేంద్ర మోడీకి లేదని అన్నారు నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చింది ఏముంది గాడిద గుడ్డు తప్ప అని అన్నారు చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీ తో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు రెండు ఒక్కటే బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది కారు గ్యారేజికి పోయింది బిజెపి కి ఓట్లు కూడా పడవు నన్ను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మా పాపయ్య సర్పంచుల ఫోరం అధ్యక్షులుమాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి,పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం ,ఉప సర్పంచ్ నవ్య భాస్కర్,నోముల వెంకట్ రెడ్డి,వార్డు మెంబర్స్ బొబ్బలి అంజిరెడ్డి,కోరే మల్లేష్, వరికుప్పల శేఖర్, జన్నాయికోడె యుగేందర్, బొబ్బలి అంజిరెడ్డి,ఎద్దు వెంకటేశ్వర్లు,పైళ్ల దామోదర్ రెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య మల్లారెడ్డి నల్లారెడ్డి ఎల్లయ్య స్వామి నర్సింహా రెడ్డి రంగ స్వామి సిపిఐ మండల కార్యదర్శి ఉప్పల ముత్యాలు జెల్ది రాములు నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అన్నారుగూడెంలో ఉపాధి కూలీలకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..

ఖమ్మం, తల్లాడ ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఉపాధి కూలీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జిగ, తాగునీరును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు నరసింహారావు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, పుట్టా వెంకటేశ్వర్లు, సూదా శీను, కాటయ్య, దొడ్డ వెంకటయ్య, చింతల నరేష్, కోసూరు వెంకటేశ్వర్లు, పడాల లక్ష్మణ్, పడాల నరసింహారావు, కోసూరు రామారావు, తాళ్ల ఆగస్టీన్ బొంతు వేణు, పులి రఘు, కాలసాని భద్రరావు, మల్లెడి శేషయ్య, చేరుకుమల్లి నరసింహారావు, మారెళ్ళ కోటేశ్వరావు, గుమ్మా యాలమంద, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థిని గెలిపించాలని మల్లారం లో ఇంటింటా ప్రచారం



ఖమ్మం, తల్లాడ, ఏప్రిల్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపే లక్ష్యంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ మిత్రపక్షాలైన తెలుగుదేశం భాజపా ఎమ్మార్పీఎస్ జనసేన పార్టీలు కలిసి ఈరోజు మల్లారం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ అభ్యర్థి అయిన శ్రీ తాండ్ర వినోద రావు ని గెలిపించాలని దేశాభివృద్ధి కోసం నరేంద్ర మోడీ గెలుపు కోసం ఉమ్మడి అభ్యర్థి అయిన వినోద్ రావు ని గెలిపించి ఎన్డీఏ400 సీట్లలోమన ఖమ్మం సీటు కూడా ఉండాలని వెనుకబడిన మన ఖమ్మంను ముందు ఉంచాలంటే భాజపా అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమంలో భాజాప మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు తెలుగుదేశం మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావుజిల్లా కార్యవర్గ సభ్యులు చల్లానాగులు ప్రధాన కార్యదర్శి గాదకృష్ణ కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు నాయకులు ఎల్లంకి సుధాకర్ చల్లా వెంకటి తమ్మిశెట్టి కృష్ణ చల్ల నరేష్ కటికి నరేష్ తెలుగుదేశం నాయకులు నున్నా రామారావు కొమ్మినేని సత్యనారాయణ నారి కొండ శ్రీనివాసరావు నరసింహారెడ్డి ఎండి బాబు వెంకట్రత్నం దానయ్య పెరిక వెంకటేశ్వర్లు బుక్క కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు

## అనికేపల్లిలో సింధు...మామిడిపూడిలో శృతి



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య)సోమిరెడ్డి విజయయాత్రలో కీలకపాత్ర పోషిస్తున్న కుమార్తె, కోడలుఇంటింటి ప్రచారంతో ప్రజల్లో మమేకంసోమిరెడ్డితోనే సర్వేపల్లికి పూర్వవైభవం తథ్యమని భరోసా కల్పిస్తూ ముందుకుటీడీపీ కూటమి సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ఏ ఊరికి వెళ్లినా తమ ఇంటి ఆడపడుచుల్లా ఆత్మీయత చూపుతున్న సర్వేపల్లి ప్రజానీకంఈ సారి సోమిరెడ్డికి అన్ని శుభాలే. ఊళ్లకు ఊళ్లుగా బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం..ప్రజల ఆశీస్సులతో భారీ విజయం దిశగా సోమిరెడ్డి

## క్రిక్కిరిసిపోయి కోలాహలంగా సాగింది, రోడ్ షో



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య)చిల్లకూరు మండల కేంద్రమైన చిల్లకూరు గ్రామంలో ఈ రోజు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మేరిగ మురళీ ధర్ గారి రోడ్ షో భారీస్థాయిలో వైసీపీ అభిమానులు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు దారి పొడవునా జనసందోహంతో క్రిక్కిరిసిపోయి కోలాహలంగా సాగింది, రోడ్ షో లో మెరిగ నమస్కరిస్తూ ఓటర్లకు, అభివాదం చేస్తూ ముందుకు సాగారు, రోడ్ షో అనంతరం వైసీపీ %జజుజ% సభ్యులు, యల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిల్లకూరు గ్రామంలో నీ రెండు ప్రధాన సమస్యలు, హరిజన వాడ,అరుండతీయ వాదలకు కలిపి వాటర్ టాంక్, మరియు చిల్లకూరు గ్రామాన్ని పంచాయతీ గా కొనసాగాలని మేరిగ దృష్టికి తీసుకెళ్లగా , మేరిగ మురళీ జోక్యం చేసుకుని తప్పకుండా నేను %ఎశ్రీఖ% గా ఎన్నికైన పిదప ఈ రెండు సమస్యలపై దృష్టి సారి స్తానని కరతాళ ధ్వనుల మధ్య హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తి గార్కి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకోవాలని, అప్పుడే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని కోరారు, ఈ కార్య క్రమంలో యద్దల నరేంద్ర రెడ్డి,నందవరం సుబ్బారావు రాజేష్ రెడ్డి, మునుస్వామి శెట్టి హారి,సురేష్, అంకయ్య రవీంద్ర రెడ్డి కన్నాయ్ కొకోలు చంద్రశేఖర్, గురునాధం పాల్గొన్నారు

## గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని %ఙూ% నుండి 200 ఏరుకలా కుటుంబాలు %ఙణూ% లో చేరిక



(సికె న్యూస్ ప్రతినిధి రమణయ్య)గూడూరు పట్టణం లోతెలుగుదేశం పార్టీ కార్యలయంలో సొంగ శీనయ్య ఆధ్వర్యంలోసొంగ అనంద్ మరియు వారి అనుచరులు 200 ఎరుకల కుటుంబాల %ఎఙూ% వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినమాజీ శాసన సభ్యులు %ఙ% నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ మని, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, చెంగయ్య, నాయుడు, పోలమ్మ, దేగ సుబ్రహ్మణ్యం, శ్రీరామ్, వెంకటేష్, పెద్దయ్య, అనురాధమ్మ, నారాయణ తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ధర్మారంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :షేక్ రహీమ్: ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ఇంటింటి ప్రచారం చేస్తుంది దేశంలో దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం పాలిస్తుందని మత విద్వేషాలను రెచ్చగొట్టి అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజల మనసులో విద్వేషాలను నింపి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఈ అరాచకమైన ప్రభుత్వాన్ని గద్దించి మన ప్రియతమ నాయకుడైన రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రజా సంక్షేమ పథకాలు దేశంలో ప్రతి ఒక్క పేదవాడికి అందాలని ఈ దేశం సస్యశ్యామలంగా ఉండాలంటే మత విద్వేషాలు రూపుమాపుకోవాలి అని కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తూ అందరికీ ఈ విషయాలు తెలియజేస్తున్నారు. ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పోరిక బలరాం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ ఎంపీ స్థానాలు పెంచాలని ఇంటింటి ప్రచారంలో కార్యకర్తలు కోరారు.ఈ కార్యక్రమంలోగౌరారపు సర్వేశ్వరరావు, బొల్లె నాగేశ్వరావు, గగ్గురి అశోక్, గార సత్యనారాయణ, బొల్లె రమేష్,గౌరారపు నవీన్,గార విక్రమ్, ముతేబోయిన నరేష్, గార సరేశ్వరరావు, గార సతీష్ బొల్లె వినోద్, గౌరారపు కృష్ణార్జునరావ్, దర్రా లక్ష్మీనారాయణ, గౌరారపు జయంత్ బొల్లె, ఉదయ్ తదితారా కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ముఖ్యనాయకులు ప్రచారం లో పాల్గొన్నారు.